11th Celebrating Year Anniversary
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 67 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 13 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 67 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 13 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Visakhapatnam, Kakinada, Bapatla, Narasarao Peta, YSR Kadapa, Circulated by :Srikakulam, manyam, Vizianagaram, East Godavari, West Godavari, Eluru, Guntur, SPSR Nellore, Tirupati, Chittor, Kurnool, Anantapur



## 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

### అన్నమయ్య జిల్లా రాయచోటిలో 'ప్రజావేదిక' కార్యక్రమం

- గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారు: సీఎం చంద్రబాబు
- 2029 నాటికి పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేస్తామని వెల్లడి
- గృహ నిర్మాణానికి ముస్లింలకు రూ.50 వేల అదనపు సాయం ప్రకటన
- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.900 కోట్ల బిల్లులను చెల్లిస్తామని హామీ
- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో మహిళలకు ప్రోత్సాహం
- ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా మరో 5.9 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు
- ఇంటింటికీ సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ అందిస్తామన్న ముఖ్యమంత్రి

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని నిరుపేద అనేవారే ఉండకూడదని, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదని, అదొక గౌరవం, భద్రత, భవిష్యత్తుకు చిరునామా అని ఆయన అభివర్ణించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన అనంతరం ఏర్పాటు చేసిన ఈ సభలో ఆయన కీలక ప్రకటనలు చేశారు.

**గత పాలనపై తీవ్ర విమర్శలు**

గత ఐదేళ్ల పాలనలో గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేకపోగా, కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు పక్కా ఇళ్లు కట్టించలేదు. గుడిసెలు గాలొస్తే కొట్టుకుపోయేవి. కానీ పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలని ఆలోచించిన మహానుభావుడు ఎన్టీఆర్. కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే టీడీపీ పుట్టింది. మేం 2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు కట్టిస్తే, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4.73 లక్షల ఇళ్లను రద్దు చేసింది. సొంతంగా ఇల్లు కట్టుకున్న 2.73 లక్షల మందికి ఇవ్వాల్సిన రూ.900 కోట్లు ఎగ్గొట్టారు. ఆ బకాయిలను మా ప్రభుత్వం చెల్లిస్తుంది" అని హామీ ఇచ్చారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు తాము ఇస్తే, గత పాలకులు పట్టణాల్లో సెంటు,

వివరాలు 2లో..

## యువత కలల సాకారం కోసం కృషి చేయాలి



- అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి: మంత్రి నారా లోకేశ్
- అమరావతిలో 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025'
- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యమని వెల్లడి
- ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు అత్యవసరని ఉద్ఘాటన
- నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు స్కిల్ సెన్సస్

పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, అయితే మన అసలైన లక్ష్యం దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలంటే ఉన్నత విద్యారంగంలో సమూలమైన సంస్కరణలు తీసుకురావడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో సీఐఐ సదరన్ రీజియన్, విట్-ఏపీ సంయుక్తంగా నిర్వహించిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ %-% 2025'కు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.'భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక

వివరాలు 2లో..

## తప్పు చేశాను.. ఇకపై చేయను..



- ఆ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు... ఈ విషయంలో చేసిన తప్పుకు క్షమించండి: ప్రకాశ్ రాజ్
- బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్
- 2016లో తాను ప్రమోట్ చేశానని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నానని వెల్లడి
- తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పుతప్పే అన్న ప్రకాశ్ రాజ్

వివరాలు 2లో..

## దేశంలోని ఆరు ఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపులు.. రంగంలోకి బాంబు స్క్వాడ్స్

- ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపు.. మెయిల్ పంపిన దుండగులు
- ఢిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న విమానాశ్రయాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు
- విమానాశ్రయ అధికారులను అలర్ట్ చేసిన అధికారులు
- విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించిన అధికారులు




పెన్ పవర్ డెస్క్:ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. బుధవారం గురుగ్రామ్‌లోని ఇండిగో ప్రధాన కార్యాల యానికి గుర్తు తెలియని

వివరాలు 2లో..

## ఢిల్లీ పేలుడు వెనుక ఆరుగురు డాక్టర్లు.. ఈ ఘటనలోనూ హైదరాబాదీ లింకు!



- ఢిల్లీ ఎర్రకోట వద్ద బాంబు పేలుడు
- వెలుగులోకి వచ్చిన వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా
- నిందితుల్లో ఆరుగురు డాక్టర్లు, ఇద్దరు మత గురువులు
- వివిధ రాష్ట్రాల్లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం
- కేసును దర్యాప్తు చేస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ NIA
- గణతంత్ర దినోత్సవం నాడే దాడికి మొదట ప్లాన్

వివరాలు 2లో..

## గుంటూరులో ఉద్రిక్తత... పోలీసులతో అంబటి రాంబాబు వాగ్వాదం



- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నా రంటూ వైసీపీ ఆందోళనలు
- గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ర్యాలీకి అడ్డంకి
- అంబటి, పట్టాభిపురం సీఐ మధ్య తీవ్ర వాగ్వాదం
- సీఐ తీరుపై మండిపడిన అంబటి.. లోకేశ్ బంధువంటూ ఆరోపణ
- ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- ప్రైవేటీకరణ ఆపే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం

వివరాలు 2లో..

## ఉగ్రవాదం మన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదు..

### ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు

- ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన
- ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకో ట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## డబ్బు కోసమే చంద్రబాబు కుట్ర.. మెడికల్ కాలేజీల భూములు రూ.100కే అమ్మకం



- సీఎం చంద్రబాబుపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్ర ఆరోపణలు
- లక్షల కోట్ల విలువైన మెడికల్ కాలేజీ భూములను కట్టబెడుతున్నారని విమర్శ
- పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ
- ప్రైవేటీకరణతో 2150 మెడికల్ సీట్లు కోల్పోతామని ఆవేదన
- డబ్బు ఆశతోనే చంద్రబాబు కుటుంబం కుట్ర చేస్తోందని ఆరోపణ

వివరాలు 2లో..

## నేడు ఉదయం 9 గంటలకు ఒక బిగ్ న్యూస్ వింటారు

- 2019లో ప్రాజెక్టులు నిలిపేసిన ఓ కంపెనీ ఏపీకి తిరిగొస్తోందన్న మంత్రి నారా లోకేశ్
- 'ఎక్స్' వేదికగా వెల్లడి
- ఆ సంస్థ తుపానులా ఆ సంస్థ రాష్ట్రంలోకి అడుగుపెట్టనుందని వ్యాఖ్య
- #InvestInAP హ్యాష్‌ట్యాగ్‌తో పోస్ట్ చేయడంతో పెరిగిన ఆసక్తి
- ఆ కంపెనీ ఏదనే దానిపై సర్వత్రా ఉత్కంఠ



వివరాలు 2లో..

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి... ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు




- అభ్యంతరాలు చెప్పేందుకు వర్సిటీకి 3 వారాల గడువు
- సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లు
- పిటిషనర్లలో ఆప్ నేత సంజయ్ సింగ్, ఆర్టీఐ కార్యకర్త నీరజ్

వివరాలు 2లో..

## భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ... ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- భూటాన్ పర్యటన ముగించుకుని తిరిగొచ్చిన ప్రధాని మోదీ
- ఢిల్లీలోని లోక్ నాయక్ జైప్రకాశ్ ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడిన వైనం
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



పెన్ పవర్ డెస్క్:భూటాన్ పర్యటన ముగించుకుని నేడు దేశానికి తిరిగి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీలోని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## ఢిల్లీ పేలుడు వెనుక ఆరుగురు డాక్టర్లు.. ఈ ఘటనలోనూ హైదరాబాదీ లింకు!

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో జరిగిన అత్యంత తీవ్రత కలిగిన బాంబు పేలుడు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ దాడి వెనుక డాక్టర్లు, మత గురువులు, ఇతర నిపుణులతో కూడిన ఒక 'వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా' ఉన్నట్లు దర్యాప్తులో తేలడం సంచలనంగా మారింది. జైష్-ఇ-మొహమ్మద్ (%జీవవీ%), అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (%ూ+బు%) వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కాగా, ఈ పేలుడు వెనుక ఉన్న డాక్టర్లలో ఒకరు హైదరాబాద్ కు చెందిన వారు కావడం గమనార్హం. గతంలోనూ అనేక ఉగ్రదాడులకు హైదరాబాదీ లింకులు బట్టబయలయ్యాయి.జమ్మూ కాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్ పోలీసులు కేంద్ర ఏజెన్సీలతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఈ కేసులో భాగంగా ఏడుగురిని అరెస్టు చేశారు. వీరిలో హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న అల్-ఫలాహ్ యూనివర్శిటీకి చెందిన వైద్యులు కూడా ఉన్నారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన సోదాల్లో 2,900 కిలోలకు పైగా పేలుడు పదార్థాలు, తుపాకులు, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు తీవ్రత దృష్ట్యా జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) దర్యాప్తును చేపట్టింది.ఈ ముఠా సభ్యులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్ల ద్వారా ఒకరితో ఒకరు సంప్రదింపులు జరిపినట్లు, పేలుడు పదార్థాలను రహస్యంగా రవాణా చేసినట్లు తేలింది. అల్-ఫలాహ్ యూనివర్శిటీలో 52 మంది విద్యార్థులు, సిబ్బందిని ప్రశ్నించిన తర్వాత కీలక సమాచారం లభించింది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు నిందితుల ఫోన్లలో లభించిన నంబర్ల ద్వారా అధికారులు అనుమానిస్తున్నారు.

**పేలుడు ఘటన వివరాలు**

ఎర్రకోట వద్ద జరిగిన పేలుడుకు అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (%ఖీూ%) నివేదికలో వెల్లడైంది. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ అనే వ్యక్తి ఐ20 కారును నడుపుతూ ఈ దాడికి పాల్పడినట్లు, పేలుడు సమయంలో అతను కారులోనే ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటన అనంతరం ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**ఈ కేసులోని ఆరుగురు డాక్టర్ల వివరాలు**

1. డాక్టర్ ముజమ్మిల్ గనై (35, పుల్వామా): ఈ కేసులో కీలక నిందితుడు. అల్-ఫలాహ్ యూనివర్శిటీలో డాక్టర్‌గా, ఎంబీబీఎస్ విద్యార్థులకు అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఇతని అద్దె ఇంటి నుంచి 358 కిలోల అమ్మోనియం నైట్రేట్, క్రింకోవ్ అసాల్ట్ రైఫిల్, 91 తూటాలు, పిస్టల్, రిమోట్ కంట్రోల్స్ స్వాధీనం చేసుకున్నారు. జనవరి 26నే దాడి చేయాలని ప్లాన్ చేసి, రెక్కీ కూడా నిర్వహించాడు.
2. డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్ (కుల్గాం): ముజమ్మిల్, ఉమర్‌లకు అత్యంత సన్నిహితుడు. ఇతడిని ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో అరెస్టు చేశారు. శ్రీనగర్ జీఎంసీలోని తన లాకర్ నుంచి ఏకే-47 రైఫిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాలను రవాణా చేయడంలో, దాచిపెట్టడంలో ఇతనిది కీలక పాత్ర.
3. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ (పుల్వామా): పేలుడుకు ఉపయోగించిన ఐ20 కారును నడిపింది ఇతనే. దాడిని ప్రత్యక్షంగా అమలు చేశాడు. ముజమ్మిల్, అదీల్‌తో కలిసి లాజిస్టిక్స్ సమన్వయం చేశాడు.
4. డాక్టర్ షాహీన్ సయీద్ (లక్నో): ముజమ్మిల్‌కు సన్నిహితురాలు. ఫరీదాబాద్‌లోని కారు నుంచి అసాల్ట్ రైఫిల్‌ను శ్రీనగర్‌కు తరలించింది. కమ్యూనికేషన్, రసాయనాల సేకరణలో పాలుపంచుకుంది.
5. డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ (హైదరాబాద్): చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. రాజేంద్రనగర్‌లో షవర్మా వ్యాపారం చేస్తున్నాడు. ఇతడిని గుజరాత్ ఏటీఎస్ నవంబర్ 8న అరెస్టు చేసింది. టెలిగ్రామ్ ద్వారా ఉగ్రవాదం వైపు ఆకర్షితుడయ్యాడు. రెండు గ్లాక్ పిస్టల్స్, ఒక బెరెట్టా, 4 కిలోల రిసిన్ విషం తయారీకి వాడే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.
6. డాక్టర్ సజాద్ మాలిక్ (పుల్వామా): ఉమర్‌కు స్నేహితుడు. ఈ కేసులో ఇతడి పాత్రపై ఆరా తీసేందుకు పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇతర నిందితులు

షోపియాన్‌కు చెందిన ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్ యువ డాక్టర్లను ఉగ్రవాదం వైపు మళ్లించగా, మేవాత్‌కు చెందిన మౌల్వీ హఫీజ్ మహ్మద్ ఇష్తియాక్ తన ఇంటిలో 2,500 కిలోల పేలుడు పదార్థాలను దాచినట్లు అధికారులు గుర్తించారు. విద్యావంతులను లక్ష్యంగా చేసుకుని, విద్యా సంస్థలను రిక్రూట్‌మెంట్ కేంద్రాలుగా మార్చుకుని ఈ ముఠా దేశ భద్రతకు పెను ముప్పుగా పరిణమించింది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఉదయం 9 గంటలకు ఒక బిగ్ న్యూస్ వింటారు

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం, మరో కీలక ప్రకటనకు సిద్ధమైంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఐదేళ్ల క్రితం రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ఓ ప్రముఖ కంపెనీ తిరిగి రాబోతోందని ఆయన ప్రకటించారు.

"2019లో కొత్త ప్రాజెక్టులను నిలిపివేసిన ఒక కంపెనీ, రేపు తుపానులా ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వస్తోంది. పూర్తి వివరాల కోసం ఉదయం 9 గంటలకు వేచి ఉండండి!!" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. 'బిగ్ అన్ వీల్' అంటూ చేసిన ఈ పోస్టుకు చ%×అజవర్×అూ, చజప్త్రశీశింమాజూవవసజప్త్రశీశింహూ% అనే హ్యాష్‌ట్యాగ్‌లను జతచేశారు. రాష్ట్రంలో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తూ, పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ హ్యాష్‌ట్యాగ్‌లు ప్రతిబింబిస్తున్నాయి.కాగా, 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత పలు కంపెనీలు తమ కార్యకలాపాలను నిలిపివేయడం లేదా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లడం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆగిపోయిన ప్రాజెక్టులను పునఃప్రారంభించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.ఈ నేపథ్యంలో, లోకేశ్ ప్రకటించిన ఆ సంస్థ ఏది? ఎంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టబోతోంది? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరపడాలంటే రేపు (గురువారం) ఉదయం 9 గంటల వరకు వేచి చూడాల్సిందే.

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి... ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు

ప్రధాని నరేంద్ర మోదీ బ్యాచిలర్ డిగ్రీ వివరాలకు సంబంధించిన వివాదంలో ఢిల్లీ హైకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో దాఖలైన అభ్యర్థనలపై తమ స్పందన, అభ్యంతరాలను తెలియజేసేందుకు ఢిల్లీ యూనివర్సిటీకి మూడు వారాల సమయం ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి దేవేందర్ కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావులతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఉత్తర్వులను గత ఆగస్టులో సింగిల్ జడ్జి కొట్టివేశారు. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆర్టీఐ కార్యకర్త నీరజ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, న్యాయవాది మొహమ్మద్ ఇర్షద్ సహా పలువురు నాలుగు వేర్వేరు అప్పీళ్లను దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది.

గత ఆగస్టు 25న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో, ప్రధాని ప్రజా జీవితంలో ఉన్నందున ఆయన వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఉంటుందని, సమాచారంతో సంచలనం సృష్టించడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ తీర్పునే పిటిషనర్లు ప్రస్తుతం డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశారు.వాస్తవానికి, ఆర్టీఐ కార్యకర్త నీరజ్ దరఖాస్తు మేరకు, 1978లో బీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను పరిశీలించాలని సీఐసీ 2016 డిసెంబర్ 21న ఢిల్లీ యూనివర్సిటీని ఆదేశించింది. ప్రధాని మోదీ అదే సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేశారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ యూనివర్సిటీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తున్నారు. కేసు తదుపరి విచారణను 2026 జనవరి 16వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

- మొదటి పేజి తరువాయి

గ్రామాల్లో సెంటున్నర స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అవి కూడా ఊరికి దూరంగా కొండలు, గుట్టల్లో ఇచ్చి చదును పేరుతో కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన ఇసుకను కూడా పందికొక్కుల్లా తిన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్త రావాలి**

ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. నిన్న కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం. ప్రతి నియోజకవర్గంలోనూ వీటిని ఏర్పాటు చేసి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు రూ.50 వేల కోట్లు రుణాలు తీసుకుని బాధ్యతగా చెల్లిస్తున్నారు. దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి అన్ని విధాలా శిక్షణ ఇప్పించి వ్యాపారవేత్తలుగా మారుస్తాం" అని భరోసా ఇచ్చారు.

**ముస్లింలకు అదనపు సాయం.. కీలక ప్రకటనలు**

గృహ నిర్మాణ లబ్ధిదారులకు చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో రూ.2.5 లక్షలు, గ్రామాల్లో రూ.2 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఇకపై బీసీలు, ఎస్సీలతో సమానంగా ముస్లిం మైనారిటీలకు కూడా గృహ నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా అందిస్తామని ప్రకటించారు. దీనివల్ల ఆర్థిక స్థోమత లేక ఇళ్ల నిర్మాణాలు నిలిపివేసిన దాదాపు 6 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల భారం పడుతుందని వివరించారు.

**ఆధునిక సౌకర్యాలతో ఇళ్లు.. భవిష్యత్ ప్రణాళిక**

భవిష్యత్తులో నిర్మించే ఇళ్లను ఆధునిక సౌకర్యాలతో అందిస్తామని చంద్రబాబు తెలిపారు. "ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు సబ్సిడీపై సోలార్ ప్యానెళ్లు అందిస్తాం. దీనివల్ల విద్యుత్ వినియోగదారులే ఉత్పత్తిదారులుగా మారతారు. ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం. నా తల్లి పడ్డ కష్టాలు చూసే దీపం పథకం పెట్టాను. ఇప్పుడు 'దీపం 2.0' కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామని, పులివెందులతో సహా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చే బాధ్యత తమదని స్పష్టం చేశారు. ఉగాది నాటికి మరో 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని, ఇల్లు లేని అర్హులందరినీ గుర్తించి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిస్తామని, పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తప్పు చేశాను.. ఇకపై చేయను..

బెట్టింగ్ యాప్స్‌లు, గేమింగ్ యాప్స్‌లలో పెట్టుబడులు పెట్టి ఎంతోమంది యువత ఆర్థికంగా నష్టపోతున్నారని, దీనివల్ల వారి కుటుంబాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నటుడు ప్రకాశ్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2016లో తాను ఒక యాప్‌న ప్రమోట్ చేశానని, అయితే ఆ యాప్ 2017లో బెట్టింగ్ యాప్‌గా రూపాంతరం చెందిందని ఆయన తెలిపారు.

వెంటనే తాను ఆ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని ప్రకాశ్ రాజ్ అన్నారు. ఈ విషయంలో తాను క్షమాపణ కోరుతున్నానని ఆయన తెలిపారు. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ల

కారణంగా ఎంతోమంది నష్టపోయి, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కష్టపడితేనే ఫలితం ఉంటుందని, కష్టపడితేనే డబ్బులు వస్తాయని కాబట్టి అందరూ కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు తనను క్షమించాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటానని ఆయన అన్నారు.

## యువత కలల సాకారం కోసం కృషి చేయాలి

- మొదటి పేజి తరువాయి

వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునఃరూపకల్పన చేయడం' అనే థీమ్‌తో ఈ సదస్సును ఏర్పాటు చేశారని, అయితే తాను ఈ అంశంతో పూర్తిగా ఏకీభవించడం లేదని లోకేశ్ అన్నారు. "5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం మనకు అత్యంత సమీపంలో ఉంది. దానిని మనం సులభంగానే చేరుకుంటాం. కానీ, అసలు ప్రశ్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎలా ఎదగాలన్నదే. మానవ వనరులు, మేధోసంపద లేకుండా ఇంతటి ఆర్థికవృద్ధి అసాధ్యం. ఈ మహోన్నత లక్ష్య సాధనలో మన ఉన్నత విద్యారంగమే వ్యూహాత్మక మూలస్తంభంలా పనిచేయాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**నైపుణ్యాల కొరత అతిపెద్ద సవాలు**

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యాల కొరత అని లోకేశ్ అన్నారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగాలకు అర్హులుగా ఉన్నారని, ఇది మన యువత మేధస్సు లోపం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం బోధించే అంశాలకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అసమతుల్యతే దీనికి ప్రధాన కారణం. మన విద్యాసంస్థల్లో 3-4 ఏళ్ల కోర్సులు పూర్తి చేసినా యువతకు ఉద్యోగాలు రావడం లేదు. కానీ, హైదరాబాద్ అమీర్‌పేటలోని కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని పూడ్చడానికే ఉన్నత విద్యలో ప్రాథమిక మార్పులు రావాలి. డిగ్రీలతో పాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టి సారించాలి" అని లోకేశ్ పిలుపునిచ్చారు.భారత జనాభాలో 54 శాతం మంది 25 ఏళ్లలోపు వారేనని, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని ఆయన గుర్తుచేశారు. అయితే, దక్షిణ కొరియాలో 96 శాతం, జపాన్‌లో 80 శాతం, జర్మనీలో 75 శాతం మందికి నైపుణ్య శిక్షణ ఉండగా, మన దేశంలో అది కేవలం 34.7 శాతం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినప్పుడే వారు దేశానికి నిజమైన ఆస్తిగా మారతారని అన్నారు.

**'స్కిల్ సెన్సస్'తో అంతరానికి చెక్**

ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) భర్తీ చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం 'స్కిల్ సెన్సస్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లోకేశ్ వెల్లడించారు. "16 నెలల క్రితం ఏర్పడిన మా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి నైపుణ్యాలను అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు సిద్ధం చేయడమే దీని లక్ష్యం. దీనికి అనుబంధంగా 'నైపుణ్యం పోర్టల్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తాం" అని తెలిపారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యంతో ముందుకు**

ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, తాము 'విజన్-2047: స్వర్ణ ఆంధ్ర' డాక్యుమెంట్‌తో ముందుకు సాగుతున్నామని లోకేశ్ ప్రకటించారు. "2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను

2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా ధ్యేయం. ఇప్పటికే గత 17 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. త్వరలో జరగబోయే సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలోపేతమవుతుంది" అని అన్నారు.

## డబ్బు కోసమే చంద్రబాబు కుట్ర.. మెడికల్ కాలేజీల భూములు రూ.100కే అమ్మకం

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని, లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను కేవలం వంద రూపాయలకే కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.చిత్తూరు జిల్లా పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "50 ఎకరాల మెడికల్ కాలేజీ భూముల ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. పేద విద్యార్థులు డాక్టర్లు అయ్యేందుకు అవకాశం లభిస్తుంది. కానీ, కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వల్ల రాష్ట్రం సుమారు 2150 మెడికల్ సీట్లను కోల్పోతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

పులివెందులలో 50 సీట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయినా, చంద్రబాబు అడ్డుపడి నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు లేఖ రాశారని పెద్దిరెడ్డి మండిపడ్డారు. గతంలో వైఎస్ జగన్ 'నాడు%-%నేడు' కింద ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు అవన్నీ మూలన పడ్డాయని అన్నారు."రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటైతే ఏటా 4500 సీట్లు అదనంగా వస్తాయి. ఐదేళ్లలో 30 నుంచి 40 వేల మంది వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. ఇంతటి ప్రయోజనాన్ని దెబ్బతీస్తూ, కేవలం డబ్బు ఆశతోనే చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులు, మంత్రులు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు" అని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు.

## భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ... ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- మొదటి పేజి తరువాయి

లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లారు. ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడులో గాయపడి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.రెండు రోజుల భూటాన్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న ప్రధాని, ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను, బాధితులకు అందుతున్న వైద్యాన్ని గురించి వైద్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు భూటాన్ పర్యటనలో ఉండగానే ప్రధాని మోదీ ఢిల్లీ పేలుడు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఢిల్లీలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను నేను అర్థం చేసుకోగలను. ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. ఈ దుఃఖ సమయంలో దేశం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. మన ఏజెన్సీలు ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తాయి. బాధ్యులైన వారందరినీ చట్టం ముందు నిలబెడతాం" అని భూటాన్ రాజధాని థింపులో ప్రధాని వ్యాఖ్యానించారు.దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏమరోవైపు, ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడు ఘటన దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ముమ్మరం చేసింది. కేసు విచారణ కోసం 10 మంది అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్ఐఏ ఏడీజీ విజయ్ సఖారే నేతృత్వంలోని ఈ బృందంలో ఒక ఐజీ, ఇద్దరు డీఐజీలు, ముగ్గురు ఎస్పీలు, మిగిలిన వారు డీఎస్పీ స్థాయి అధికారులు ఉన్నారని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏకి అప్పగించిన విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతస్థాయి భద్రతాధికారులతో సమావేశమై దర్యాప్తు పురోగతిని సమీక్షించారు.

కుట్ర వెనుక ఉన్న సూత్రధారులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. "దోషులను పట్టుకోవడంలో ఏ ఒక్క అంశాన్నీ విడిచిపెట్టం" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఐఏ, ఐబీ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు.ఇది గరిష్ఠ నష్టం కలిగించే లక్ష్యంతో జరిపిన ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. వెయ్యికి పైగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, సోషల్ మీడియా కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన ప్రాంతంలోని మొబైల్ ఫోన్ డంప్ డేటాను సేకరించి విశ్లేషిస్తున్నారు.ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ముంబై నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

### గుంటూరులో ఉద్రిక్తత... పోలీసులతో

## అంబటి రాంబాబు వాగ్వాదం

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా గుంటూరులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలో తలపెట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఆయనకు, స్థానిక సీఐకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి.వైసీపీ ఇచ్చిన పిలుపు మేరకు, బుధవారం నాడు అంబటి రాంబాబు గుంటూరులోని తన నివాసం నుంచి ర్యాలీ ప్రారంభించారు. స్వామి థియేటర్ వద్దకు చేరుకోగానే, పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ర్యాలీని నిలువరించారు. ఈ క్రమంలో అంబటి రాంబాబుకు, పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకు మధ్య మాటామాటా పెరిగింది. సీఐ తనతో దురుసుగా ప్రవర్తిస్తూ, వేలు చూపిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని అంబటి ఆరోపించారు. గతంలో కూడా ఇదే అధికారి తన పట్ల ఇలాగే ప్రవర్తించారని ఆయన పేర్కొన్నారు.

**లోకేశ్ కోసమే పోలీసులు ఓవరాక్షన్: అంబటి**

ఈ ఘటన అనంతరం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "మేం 17 మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రారంభిస్తే.. ఈ ప్రభుత్వం వాటిని పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి పేదలకు విద్యను దూరం చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి ఉద్యమిస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారు. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం బడాబాబులకు కాలేజీలను కట్టబెట్టి లోకేశ్ జేబులు నింపుతున్నారు" అని అంబటి ఆరోపించారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "లోకేశ్ మెప్పు పొందేందుకే కొందరు పోలీసులు ఇలా ఓవరాక్షన్ చేస్తున్నారు. వారు పోలీస్ భాష మాట్లాడితే, మాకు ఆ భాష రాదా? పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు... లోకేశ్ బంధువు. అందుకే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ర్యాలీని అడ్డుకున్నారు. మమ్మల్ని అణిచివేయాలని, లోపల వేయాలని చూస్తున్నారు. మేం దేనికైనా సిద్ధం" అని హెచ్చరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు తమ ఉద్యమం ఆగదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈ ఘటనతో గుంటూరులో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

## దేశంలోని ఆరు ఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపులు.. రంగంలోకి బాంబు స్క్వాడ్స్

- మొదటి పేజి తరువాయి

వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిళ్లు పంపించారు. దేశ రాజధాని ఢిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న పలు విమానాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన ఎయిర్‌లైన్స్ అధికారులు సంబంధిత విమానాశ్రయ అధికారులను అప్రమత్తం చేశారు.

కోల్‌కతా నుంచి ముంబైకి వెళుతున్న ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో, ఆ విమానంలోని 186 మంది ప్రయాణికులను కిందకు దించి, విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు. ఢిల్లీ, తిరువనంతపురం విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. బాంబు స్క్వాడ్ బృందాలతో ఇండిగో విమానాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## ఉగ్రవాదం మన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదు..

- మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. "ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరఫున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు.ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## పూల సుబ్బయ్యవెలిగొండ పనులపై

# తీవ్ర అసంతృప్తి

### గడువు లోగా పూర్తి చేయకపోతే కఠిన చర్యలు

### -అధికారులు,ఏజెన్సీలకు మంత్రి నిమ్మల హెచ్చరిక







**పెద్దదోర్నాల పెన్ పవర్ నవంబర్ 12**

వారం రోజుల వ్యవధిలోనే రెండో సారి వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్, పడిన గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలసి మంత్రి నిమ్మల పరిధిలోని కొత్తూరు గ్రామ సమీపంలో బుధవారం పరిశీలించారు. తను వచ్చి వారం రోజులైనా యుద్ధ ప్రాతిపదికన చేయాల్సిన డివాటరింగ్ పనులు, గండ్లు పూడ్చివేత పూర్తి కాకపోవటంతో 'ఇలా అయితే ఎలా అంటూ ' అసహనం వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధిత ప్రకాశం జిల్లా ప్రజలకు న్యాయం చేయాలంటే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి చిరకాల స్వప్నం అన్నారు. 1996లో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్టుకు భూమి పూజ జరిగింది అన్నారు. మూడు దశాబ్దాలు గడుస్తున్నా ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం పట్ల ఆయన అనేక సందర్భాల్లో ఆవేదన చెందారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆయన ఈ ప్రాజెక్టు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 2026 లో ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు అన్నారు. ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నా..ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టిన ఏజెన్సీలకి, పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న అధికారులకు స్పందన లేకపోతే ఎలా అని మంత్రి రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన గత ప్రభుత్వం మాదిరి ఇప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కుదరదు అన్నారు.. మొద్దు నిద్ర వీడనాడాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఫీడర్ కెనాల్ మొత్తం 19వేల మీటర్ల పొడవులో 12 వేల మీటర్ల పొడవు లైనింగ్ పూర్తయింది అన్నారు. మిగిలిన ఏడు వేల మీటర్ల లైనింగ్ పూర్తి కి నెలకు 600 మీటర్లు వంతున చేస్తే గాని నిర్దేశిత గడువు 2026 కల్లా పూర్తి కాదన్నారు. అలాగే జంట సొరంగాలలో లైనింగు, బెంచింగ్ తదితర అన్ని పనులు ప్రారంభించేందుకు, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఏజెన్సీని, అధికారులను ఆదేశించారు. రూ. 456 కోట్లతో చేపట్టే ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఈ నెలలోనే ప్రారంభించి, వచ్చే సీజనకు పూర్తి చేయమని నొక్కి చెప్పారు. ఈ పనుల విషయంలో ఎట్టి అశ్రద్ధ చేసినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2026 చివరి కల్లా వెలిగొండ పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నేను నిరంతరం పర్యవేక్షణ చేస్తానన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, జవాబుదారీతనం గల ప్రభుత్వం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వంలో.. మనందరం ఉండటం గర్వకారణంగా భావించాలని నిర్మాణ ఏజెన్సీకి, అధికారులకు హితవు పలికారు. వెలిగొండ మనందరి హయాములో పూర్తయితే ప్రకాశం జిల్లా ప్రజలకు మనం ఎంతో మేలు చేసిన సంతృప్తి ఎల్లవేళలా ఉంటుందనని రామానాయుడు చెప్పారు. ఈ కార్యక్రమం లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, యర్రగొండు పాలెం టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సిఈ శ్యాం ప్రసాద్, ఎస్ఈ అబుతాలేం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్ మాబు. టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

### ముడుపుల కోసమే

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

### పేదల ఆరోగ్యంతో ఆడుకుంటున్న కూటమి ప్రభుత్వం - బుర్రా మధుసూదన్ యాదవ్

### కందుకూరులో వైకాపా ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ






**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 12**

ముడుపుల కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా కందుకూరు పట్టణంలో బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకొని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తుందని ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రైవేటు పరం చేసి వ్యాపారమయం చేస్తుందని తీవ్రంగా ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించిందని దానిలో భాగంగా నియోజకవర్గంలో సంతకాలను సేకరిస్తూ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అందులో భాగంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తుందని,దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని కూడా అటకెక్కించింది, మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ తన బినామీలకు వైద్య విద్యను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. వైయస్ జగన్మోహన్రెడ్డి అందరకు వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజ్లను కూటమి ప్రభుత్వం అమ్ముకుంటుందని విమర్శించారు.దీన్ని వ్యతిరేకిస్తూ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతును కూడగట్టి ప్రజారోగ్య వ్యవస్థను కాపాడుకుంటామని తెలిపారు. విద్య,వైద్యంపై జగన్మోహన్ రెడ్డి పేద వర్గాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కూటమి ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను గవర్నర్ కు తెలియజేయనున్నామని, ప్రైవేటీకరణ ఆగే వరకు ఈ సంతకాల ఉద్యమతో పాటు వివిధ విధాలుగా ప్రజా నిరసనను తెలియజేస్తూనే ఉంటామని అన్నారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. దళిత బడుగు బలహీన వర్గాల నాయకుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల కన్వీనర్ నన్నం పోతురాజు, వలేటి వారిపాలెం మండల కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర్ రెడ్డి ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, జిల్లా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, అమ్మనబ్రోలు వెంగళరావు, మద్దసాని నవీన్ కృష్ణ యాదవ్, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా సెక్రెటరీ పాశం కొండయ్య, పట్టణ ఉపాధ్యక్షులు యడ్ల మాధవరెడ్డి, తల్లపనేని గోపి, పాటి రమేష్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గేరా మనోహర్, నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు ఉచ్చులూరి రవీంద్ర, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కర్పూరపు అశోక్, సోషల్ మీడియా అధ్యక్షులు కాపులూరి మధుసూదన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య,కూరపాటి వెంకటరామిరెడ్డి, బద్దిపూడి జయరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, మైనారిటీ అధ్యక్షులు షేక్ రహీం, సోషల్ మీడియా జిల్లా వైస్ ప్రెసిడెంట్ దొడ్డంరెడ్డి మదన్మోహన్ రెడ్డి, పులిచర్ల పవన్ కుమార్ రెడ్డి, వికలాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు, వికలాంగుల జిల్లా సెక్రెటరీ మల్లీబోయిన శివకృష్ణ, దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంత లక్ష్మి, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# స్వంత ఇంటితో ఆత్మ గౌరవం

### -జిల్లా కలెక్టర్ రాజాబాబు

### -టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తాం

### - ఎమ్మెల్యే దామచర్ల







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 12**

సొంత ఇంటితో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. అందుకే అరులందరికీ సొంత ఇల్లు నిర్మించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ( 2024 జూన్ ) రాష్ట్రవ్యాప్తంగా పూర్తిచేసిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం బుధవారం చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాస్థాయి కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలోని కేశవరాజు కుంట ప్రాంతంలో హౌసింగ్ అధికారులు నిర్వహించారు. కలెక్టర్ తో పాటు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7372 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, వీటి లబ్ధిదారులకు రూ. 17.77 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. అదేవిధంగా వివిధ నిర్మాణ దశలు పూర్తి చేసుకున్న 11,443 మంది లబ్ధిదారులకు రూ. 18.36 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. గతంలో రూ. 1.80 లక్షలతో పోల్చితే ప్రధానమంత్రి ఆవాస్ యోజన - 2.0 పథకం కింద రూ. 2.50 లక్షలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాతవారికి కూడా ఈ పెంపును వర్తింప చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీ.వీ.టీ.జీ ( చెంచు ) లకు ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకుని అరులందరూ ఇల్లు నిర్మించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒంగోలు నియోజకవర్గంలో 400 ఇళ్ల నిర్మాణం పూర్తయింది అన్నారు. లబ్ధిదారులకు రూ. 95 లక్షల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. అదేవిధంగా వివిధ దశలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న 721 మందికి రూ. 1.86 కోట్ల ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. టిడ్కో ఇళ్లను కూడా త్వరలోనే లబ్ధిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పేదలకు ఇళ్ల నిర్మాణంతోపాటు ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సమర్ధంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కాలనీలో అంతర్గత రోడ్లను నిర్మించేలా చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. అదేవిధంగా ముక్తినూతలపాడుకు కూడా రోడ్డు వేయిస్తానని చెప్పారు. నగరంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రియాజ్ మాట్లాడుతూ గృహప్రవేశాలు చేస్తున్న పేదల జీవితాలలో ఇది ఒక పండుగ రోజు అని వ్యాఖ్యానించారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి ఈ గృహప్రవేశాలే ఒక నిదర్శనమని అన్నారు. మేయర్ మాట్లాడుతూ పేదల ఆకాంక్షలను నెరవేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణాన్ని కూడా చేపడుతున్నట్లు తెలిపారు. అరులందరూ ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. తొలుత ఇల్లు మంజూరు అయిన పి. రమాదేవి - శ్రీనివాసరావు దంపతుల గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఇంటి నిర్మాణం పూర్తి అయిన బి. సుభాషిణి - కోటేశ్వరరావు దంపతులకు ఇంటి తాళపు చెవి అందించి, ప్రభుత్వం తరఫున నూతన వస్త్రాలను కూడా వీరు అందజేశారు. కొత్తగా ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులకు కూడా సంబంధిత పత్రాలను ఈ సభా కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు, ఒంగోలు ఏఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు నగర

# మైనారిటీ హక్కుల కోసం కృషి చేయాలి

## - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచన



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులుగా నామినేట్ అయిన కఫిల్ భాష మైనార్టీ హక్కుల కోసం వారి సంక్షేమం కోసం కృషి చేయాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సూచించారు . మైనారిటీ కమిషన్ సభ్యులుగా నామినేట్ అయిన కఫిల్ బాషా తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులతో కలిసి శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ నిష్పక్షపాతంగా అందర్నీ కలుపుకొని పోతూ మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. కఫిల్ భాష మాట్లాడుతూ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు తనపై పెట్టుకుని నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందర్నీ కలుపుకొని ముస్లిం సంక్షేమం కోసం మైనార్టీ హక్కుల కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అజీమున్నీసా , ఒంగోలు నగర మైనారిటీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ శిలార్ పఠాన్ నాయబ్, నియోజకవర్గ కార్యదర్శి షేక్ మున్నా , జమీల్ భాష, సయ్యద్ అల్లా బక్షు, షేక్ గౌస్ బాషా, సయ్యద్ కరిముల్లా, 3,4 డివిజన్ల టిడిపి అధ్యక్షులు షేక్ అల్లాబక్షు, మహమ్మద్ ఖాన్, ఒంగోలు ఖబరస్థాన్ కమిటీ అధ్యక్ష. కార్యదర్శులు షేక్ మస్తాన్ వలి , షేక్ జిలానీ, టిడిపి మైనారిటీ నాయకులు షేక్ కాలేషా బాబు, షేక్ అల్తాఫ్, పఠాన్ నజీర్ ఖాన్, సిద్ధిక్, యూసుఫ్, షేక్ కాలేషా, పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

# 25 లోగా పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

## డిఈఓ ఏ. కిరణ్ కుమార్



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 12**

జిల్లా లో మార్చ్ .. ఏప్రిల్ 2026 నందు జరగబోవు పదవ తరగతి పరీక్ష లకు సంబంధించిన ఫీజు ను ఈనెల 25 లోగా చెల్లించాలని

జిల్లా విద్యాశాఖాధికారి ఏ .కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పాఠశాలల హెడ్ మాస్టర్స్ తేది 13-11-2025 నుండి 25 -11 -20 25 వరకు అపరాధ రుసుం తో రూ: 50 / తో, చివరి తేది 3-12 -2025, అపరాధ రుసుము రూ 200/ తో, చివరి తేది 10-12-2025 ,అపరాధ రుసుము రూ : 500/తో చివరి తేది 15-12-2025, పరీక్ష కు సంబంధించిన ఫీజు ను www.bse.ap.gov.in ద్వారా నే చెల్లించాలని తెలిపారు.

**పరీక్ష ఫీజ్ వివరములు:**

రెగ్యులర్ విద్యార్థులు కు పరీక్ష ఫీజు : రూ 125/
పరీక్ష ఫీజ్ 3 సబ్జక్ట్స్ లకు మించి 125/
పరీక్ష ఫీజ్ 3 సబ్జక్ట్స్ లకు వరకు 110/
వోకే షనల్ విద్యార్థులు కు అదనంగ రూ : 60/

వయసు మినహాయింపు కొరకు ఫీజు 300 /. మైగ్రేషన్ సర్టిఫికేట్ అవసరమైన యెడల మాత్రమే 80 రూ చెల్లించాలని తెలిపారు. వయసు మినహాయింపు కొరకు ఫీజు రూ. 300ను సిఎఫ్ఎంఎస్ చలాన ద్వారా మాత్రమే చెల్లించాలని , ఫీజు డేట్స్ ఎలాంటి పరిస్థితిలో పొడగించ బడవని డిఇఓ తెలియజేసారు.

# ఈనెల 14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్12**

ఈనెల14- నుండి 20- వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల గోడ పత్రికను గ్రంథాలయంలో మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగామండల విద్యాశాఖ అధికారి ఎన్.అశ్వినీ కుమార్ హాజరైన గోడ పత్రికను ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 14- నుండి గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం , బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులోభాగంగా 15న పుస్తక ప్రదర్శన 16 న గ్రంథాలయ ఉద్యమ కారులకు నివాళులు 17న కవి సమ్మేళనం 18న ఫోటో ఎగ్జిబిషన్ 19న ఇందిరా గాంధీ జయంతి మహిళా దినోత్సవ వేడుకలు 20న ముగింపు వేడుకలు సందర్భంగా వివిధ పోటీల్లో పాల్గొని విజేతలైన బాల బాలికలకు బహుమతుల అందించే కార్యక్రమం వారం రోజుల పాటు పండుగ వాతావరణంలో గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ జరుగుతుందన్నారు బాల బాలికలు యువతి యువకులు , ప్రజలుహాజరైన గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథ పాలకు రాలు ఎన్ ప్రసన్న కుమారి కోరారు . ఈ కార్యక్రమంలోగ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి రామిరెడ్డి ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కార్యదర్శి ఎస్డి .ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సేవా కేంద్రాలలో అన్ని రకాల ఎరువులు పంపిణీ

**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 12**

మండలంలో రావులకొల్లు ఉప్పలదిన్ని గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వి రాము మాట్లాడుతూ రబీ సీజన్లో మళ్ళీ రైతులకు సూచనలు సలహాలు తెలియజేసేందుకు ప్రతి మంగళ బుధవారాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖలో రైతులకు శనగ విత్తనాలు 25శాతం రాయితీతో క్వింటాల్ రూ.5850.00 (రైతు కట్టవలసినది)చొప్పున కాక్ 2 జె జి 11 అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పేర్లు నమోదు చేసి, నగదు చెల్లించినచో మీ గ్రామాలలో పంపిణీ చేస్తామని తెలియజేసారు. శనగ వేసే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని ట్రై కోడెర్మా విరిడి పౌడర్ 8గ్రాములు లేదా విటా వాక్స్ పవర్ 1.5గ్రాములు లేదా టేబుకొనజోల్ 1.5గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి పట్టించి వేసుకోవడం ద్వారా వేరు కుళ్ళు తెగులు రాకుండా అరికట్టవచ్చని తెలిపారు అలాగే రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు, అలాగే డి ఏ పి అన్ని రకాలు ఒకటేనని , అన్నింటిలో నత్రజని, భాస్వరం ఒకే మోతాదులో ఉంటాయి అని రైతులు అపోహ చెందవద్దని తెలిపారు.పొగాకు నారు మడులను పరిశీలించి రైతులు



ఎవరూ నల్ల బెర్లి పొగాకు సాగు చేయకూడదు అని,సాగు చేసినచో వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోబడునని తెలియజేసారు, తెల్ల బర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకోవాలని సూచించారు. పొన్నలూరు పశువైద్యఅధికారి పి.శివరామక్రిష్ణ మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా 7% వడ్డీతో రైతులకు2 రెండు లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చునని, తెలిపారు.పశువులకు ఎదకు వచ్చినపుడు లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించి 98% ఆడ దూడలు జన్మించే విధంగా కేవలం 150



రూపాయలకే వీర్య నాళికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వీటితోపాటు పశువుల భీమా, గోకులం షెడ్లు మరియు 50%రాయితీ తో పశువుల దానా వంటి వివిధ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రావులకొల్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీకాంత్,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.నాగమల్లేశ్వర రెడ్డి, ఉప్పలదిన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్.ఇమ్రాన్ నజీర్ గ్రామ పశు వైద్య సహాయకులు షేక్.మోబీన ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతి రావు పూలె

## - రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా. నూకసాని



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 12**

దేశంలోని అన్ని వర్గాల స్త్రీలకు విద్య ద్వారానే మార్పు చెందుతుందని నిరూపించిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబా పూలే అని టూరిజం డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ డా. నూకసాని బాలాజీ అన్నారు. బుధవారం నగరంలోని భాగ్యనగర్ లో గల తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే నాటక గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2500 సంవత్సరాల క్రితం గౌతమ్ బుద్ధుడు భారతదేశంలోని అన్ని వర్గాల వారికి సమానత్వం కల్పించాలని పోరాటం చేశారని ఆ తర్వాత స్త్రీ జనోద్ధరణ, అస్పృశ్యత అంటరానితనం నిర్మూలనకు మహాత్మ జ్యోతిబాపూలే ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాంటి మహా వ్యక్తి చేసిన పోరాట ఘట్టాలను తీసుకొని ఒక నాటక రూపంలో తయారుచేసి ఈనెల 16వ తేదీ సాయంత్రం 6. 30 గంటలకు ఒంగోలు లోని హైదరీ ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే నాటక ప్రదర్శన జరుగుతుందని ప్రజలు ఎక్కువగా పాల్గొని ఈ నాటకాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాటక దర్శకుడు పాటిబండ్ల ఆనందరావు మాట్లాడుతూ ప్రజలలో ఒక ఆలోచన రేకెత్తించేందుకు నాటకంలో అనేక కళాకృతులను మేళవింపచేసి జ్యోతిబాపూలే నాటక ప్రదర్శన ఉంటుందని అన్నారు. దేశంలో కొన్ని వర్గాల వారికి విద్య అవసరమని భావించినప్పుడు శూద్రులతో పాటుగా బలహీన వర్గాలకు నిమ్న వర్గాలకు ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తన భార్యను నియమించి ఎందరో మహిళలకు విద్యను అందించిన ఘనత జ్యోతి రావు పూలే వారి కే ఉందనే సందేశాత్మకమైన నాటకాన్ని పట్టణ ప్రజలు అభ్యుదయవాదులు ప్రజాతంత్ర వాదులు అధికారులు ఈ నాటకాన్ని తిలకించి సమాజంలో జరుగుతున్న అసమానతలను గ్రహించి నిర్మూలన కోసం ఎంతో కొంత పాటు పడాల్సిన బాధ్యత ఉంటుందని వారు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో రిటైర్డ్ తహసిల్దార్ కేవల్ నరసింహారావు, మద్దినేని హరినాథ్, బంకా చిరంజీవి, ఉన్నం వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# రబి సీజన్ లో మొక్కజొన్న(విత్తనోత్పత్తి) వేసే రైతులు కంపెనీల నుండి అగ్రిమెంట్ చేసుకోవాలి

## మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 12**

గిద్దలూరు మండలంలో ముండ్లపాడు, బురుజుపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీ సీజన్లో రైతులు ఎక్కువగా మొక్కజొన్న (విత్తనోత్పత్తి) వేయడానికి మక్కువ చూపుతున్నారని అయితే పంట వేసేముందు రైతులు తప్పనిసరిగా కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకోవాలని తెలిపారు . అగ్రిమెంట్ ఉన్నప్పుడు మాత్రమే తర్వాత ఏదైనా కారణాల వలన దిగుబడి తగ్గినా, క్రాసింగ్ సరిగా జరగకపోయినా, తెగుళ్లు ఎక్కువగా వచ్చిన, ధరలు సరిగా ఇవ్వకపోయినా వారిమీద చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖధికారిణి డి.శ్వేత మాట్లాడుతూ ఇటీవల కురుసిన వర్షాలకు పసుపు పంట లో దుంపకుళ్ళు, ఆకు మచ్చ తెగులు ఎక్కువగా ఆశించిందని , దుంపకుళ్ళు నివారణకు మెటలాక్సిల్ లేదా మాంకోజెబ్ 2 మి. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని. ఆకు మచ్చ తెగులు నివారణకు 2.5 గ్రా మాంకోజెబ్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ లీటరు నీటికి మరియు ప్రాపికనోజోల్ 1% లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకున్న యెడల సమర్ధవంతంగా అరికట్టవచ్చన్నారు. అరటి లో సిగటోక ఆకు మచ్చ తెగులు నివారణకు ప్రాపికోనజోల్ లేదా కార్బండజిమ్ లేదా




మాంకోజెబ్ లేదా డైఫెంకనోజోల్ లేదా ట్రైఫ్లాక్సిస్ట్రాబిన్ లేదా టెబుకొనోజోల్ మందులు పిచికారి చేయాలి అన్నారు. గ్రామ సభ అనంతరం కంది, పసుపు పంట క్షేత్ర పరిశీలించి ప్రస్తుతం కంది పంట కళ్ళే దశలో ఉన్నదని కావున మారుకా మచ్చల పురుగు గుడ్లు ఉండే అవకాశం ఉంది కావున వాటి నివారణకు వేపనూనె ఎకరాకు 500 మి. లి మరియు క్లోర్ పైరిఫోస్ 50 %ఈసీ 250 మి. లి ఎకరాకు పిచికారీ చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సిద్దయ్య, కిరణ్ , రైతులు పాల్గొన్నారు.

# రబీలో సహజఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన

## నాయుడుపాలెం, చినలాటరఫిలో పొలం పిలుస్తోంది.






**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 12**

రబీ సీజన్లో సహజఎరువుల యాజమాన్య పద్ధతులపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మండలంలోని నాయుడుపాలెం మరియు చినలాటరపి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రబీలో సహజ ఎరువుల యాజమాన్యం గురించి ఎంఏవో రవికుమార్ మాట్లాడుతూ 1000-1500 కిలోల ఘన జీవామృతం కలిపిన పశువుల ఎరువు ఎకరానికి దుక్కిలో లేదా కరిగడిలో వేసుకోవాలన్నారు. అచ్చం ఘనజీవామృతాన్ని ఎకరానికి 400 కిలోలు రెండు సార్లుగా, నాటిన 20 రోజులకీ, 40 రోజులకి వేసుకోవాలని, తరువాత ద్రవ జీవామృతమును ఎకరానికి 800 లీటర్లు నాలుగు సార్లు నాటిన 30,50,65 మరియు 80 రోజులకు సమభాగంగా చేసి (200 లీటర్లు ప్రతిసారి) భూమికి అందజేయాలన్నారు. పైపాటుగా 50 లీటర్ల ద్రవజీవామృతాన్ని 100 లీటర్ల నీటికి కలిపి నాలుగు సార్లు నాటిన 20, 35, 50 మరియు 65 రోజులకు ఒకసారి పిచికారీ చేయాలన్నారు. గోఆధారిత సహజ ఎరువులతో పాటు, అజోల్లా ఎకరానికి 10-15 కిలోలు, నాటిన 7 రోజులకు వేసిన ఎడల నత్రజని స్థిరీకరణతో పాటు కలుపు నివారణ కూడా జరుగుతుందన్నారు. పంట ఎదుగుదల మరియు పిలకల అభివృద్ధికి, పంచగవ్య ఎకరానికి నాలుగు లీటర్లు పిలక థలో, సప్తధాన్యాంకుర కషాయం 250 మి.లీ. 100 లీటర్ల నీటికి కలిపి గింజ పాలు పోసుకునే దశలో పిచికారీ చేస్తే, గింజ నాణ్యత మరియు దిగుబడి పెరుగుతుందని ఏవో వివరించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం మరియు చినలాటరపి గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ఎస్.కె.ఆబ్జాల్, వై.శ్రీను, ఆయా గ్రామాల నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# 58వ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి

## గ్రంధపాలకులు ఎల్.ప్రభాకరరెడ్డి.





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 12**

మండల కేంద్రమైన గుడ్లూరులో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగునని గ్రంధపాలకులు ఎల్.ప్రభాకరరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రంధపాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరగ్రంథాలయ శాఖ తలపెట్టిన ఈ గ్రంథాలయ వారోత్సవాలు శాఖా గ్రంథాలయం గుడ్లూరు నందు వారం రోజులపాటు జరుగునన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వారం రోజులపాటు, ప్రతి రోజు గ్రంథాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు వివిధ రకాల పోటీలతో పాటు గ్రంధాలయ ఆవశ్యకత, పుస్తక పఠన ప్రాముఖ్యత, క్విజ్, ముగ్గులు, ఆటలు, పాటలు వంటివి నిర్వహించి, 20వ తేదీన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయ బడునన్నారు. ఈ పోటీల్లో విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రంథాలయం వారోత్సవాలను సద్వినియోగం చేసుకొని, బహుమతులు గెలుచుకోవాలని గ్రంధపాలకులు ప్రభాకర్ రెడ్డి కోరారు.

# ఐఐఎఫ్ఎల్ సమస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ.



**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 12:**

మండల కేంద్రమైన గుడ్లూరులోని ఎంపీపీ పాఠశాల(మెయిన్)లో ఐఐఎఫ్ఎల్ సమస్థ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్, కావలి వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా 30 బ్యాగులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐఐఎఫ్ఎల్ సమస్థ డీఎం విజయ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ మహేష్ లు ఈ ఉచిత బ్యాగులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనిగర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగగా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారి విద్యా అవసరాల నిమిత్తం, వారికి అవసరమైన విద్యా వస్తువులను అందజేయడం చాలా గొప్ప విషయం అని, ముందుగా ఐఐఎఫ్ఎల్ సమస్థ అధికారులను ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థుల విషయంలో మీ సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఐఐఎఫ్ఎల్ సమస్థ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదలకు తీరని అన్యాయం

### కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరించుకోవాలి.

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలంటూ గవర్నర్ కు వినతిపత్రం అందించేందుకు కోటి సంతకాల సేకరణ.





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 12**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వలన పేద ,నిరుపేద ప్రజలకు ,పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి ,రాష్ట్ర వైసీపీ కార్యదర్శి కసిరెడ్డి రమణారెడ్డి పేర్కొన్నారు .2019- 2024 మధ్యకాలంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో మరో 17 నూతన మెడికల్ కాలేజీలను మంజూరు చేసింది. వాటి నిర్మాణాలు కూడా కొనసాగుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం 17 నూతన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయుటకు చర్యలు తీసుకుంటున్నదని ,అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా వైసిపి వ్యవస్థాపక అధ్యక్షులు ,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజా ఉద్యమం నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి .అందులో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ,మార్కాపురం మాజీ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి ,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కసిరెడ్డి రమణారెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం గిద్దలూరు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన వైపి శ్రేణులు కార్యకర్తలతో కలిసి కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య కు వినతిపత్రం అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .6 మండలాల నుంచి తరలివచ్చిన వైసీపీ శ్రేణులు, కొమరోలు మండల వైసీపీ కన్వీనర్ మేరీగ రవికుమార్, జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంకయ్య చౌదరి,తదితర నేతల ఆధ్వర్యంలో కొమరోలు తాసిల్దార్ కార్యాలయ ప్రధాన గేటు సమీపంలో కుందూరు నాగార్జున రెడ్డికి, కసిరెడ్డి రమణారెడ్డి లకు ఘన స్వాగతం లభించింది .ఆ సందర్భంగా పలువురు నేతలు కార్యకర్తలు వారిని శాలువా పూలమాలలతో సన్మానించారు. ఆ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున జై జగన్ ,జై నాగార్జున రెడ్డి, జై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు . కార్యక్రమంలో పాల్గొన్న నేతలు కార్యకర్తలు వైసిపి కండువాలు వైసిపి టోపీలు ధరించడంతో ఆ ప్రాంతమంతా కొత్త కలను సంతరించుకొని, శోభాయ మానంగా మారింది .అనంతరం కుందూరు నాగార్జున రెడ్డి ,కసిరెడ్డి రమణారెడ్డిలు తమ పార్టీ నేతలతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య కు వినతి పత్రం అందజేసి ,నూతన మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ ఆలోచనను కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ తాము అందజేసిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కు సమర్పించాలని కోరారు .అనంతరం కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద నిరుపేదలకు కార్పొరేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా ఉచిత మెరుగైన ,నాణ్యమైన వైద్యం అందించాలనే ఆలోచనతో పాటు పేద విద్యార్థులకు కూడా ఉచితంగా మెడికల్ సీట్లు అందించాలనే విశాల హృదయంతో నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి మరో 17 నూతన మెడికల్ కాలేజీలను మంజూరు చేయించారన్నారు .మెడికల్ కాలేజీల భవనాల నిర్మాణాలు కూడా వేగవంతంగా ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు .అయితే 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం మంజూరు చేసిన 17 నూతన మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణకు సిద్ధపడిందని అన్నారు. నూతన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వలన మెడికల్ కాలేజీల నిర్వహణ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళుతుందని ,తద్వారా పేద, నిరుపేదలకు కార్పొరేట్ ,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందే పరిస్థితి ఉండదని ,ధనవంతులు మాత్రమే వైద్య సేవలు పొందే అవకాశాలు ఉంటాయని అన్నారు .అంతేకాక పేద నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా ఉచిత మెడికల్ సీట్లకు నోచుకోక, డాక్టర్లు కావాలనే వారి కలలు నీరు కారిపోతాయని ,వారి కుటుంబాల ఆశలు అడియాశలవుతాయ ఆయన పేర్కొన్నారు .అందువల్ల నూతన మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయటానికి నిరసిస్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్న అన్నారు .మెడికల్ కాలేజీలో ప్రైవేటుకను నిలుపుదల చేయాలంటూ రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చురుకుగా సాగుతున్నదని తెలిపారు .మార్కాపురం పట్టణానికి నూతన మెడికల్ కాలేజి మంజూరు కావడంతో మెడికల్ కాలేజీకి 300 పడకలు మంజూరయ్యాయని, అంతేకాక 55 మంది డాక్టర్లు పనిచేసేవారని, రోజుకు సగటున వెయ్యి మంది రోగులకు వైద్య సేవలు అందిస్తూ వచ్చారని తెలిపారు .అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడంతో మార్కాపురంలోని మెడికల్ కాలేజీలో డాక్టర్ల సంఖ్య 11 కు తగ్గిపోయిందని ,రోగుల సంఖ్య కూడా రోజుకు 100కు పడిపోయిందని ఆయన తెలిపారు. మార్కాపురం మెడికల్ కాలేజీ పరిస్థితి వలెనే రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 16 మెడికల్ కాలేజీలలో కూడా అదే పరిస్థితి కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. 2019 అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ,పేద నిరుపేద బడుగు వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి అనేక పథకాలు పెట్టి అమలు చేశారని ,ముఖ్యంగా వైద్య రంగంలో నాడు నేడు పథకం ద్వారా పెను మార్పులు చేసి పేద నిరుపేదలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేశారని ఆయన పేర్కొన్నారు .అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి వేయడంతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కష్టనష్టాలకు, ఇబ్బందులకు గురి అవుతున్నారని విమర్శించారు ఆ కార్యక్రమంలో కొమరోలు మండల వైసీపీ నాయకులు మేరీగ రవికుమార్, సారే వెంకట నాయుడు ,నాదెండ్ల వెంగయ్య చౌదరి ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని, ఎన్ తిరుపతి రాజు, జే. వెంకటరమణ, సారే సుజాత, చెదుల్ల రమణారెడ్డి, సారే జనార్దన్ నాయుడు, బంగారు విశ్వరూపం ,గోల్కొండ అబ్దుల్ సుభాన్ ,గోల్కొండ మసీద్, బండారి శిరీష ,రామచంద్రుడు తో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు .గిద్దలూరు మండల వైసిపి నాయకులు మానం బాలిరెడ్డి, పోలేపల్లి శివ ,నెల్లటూరి మిత్రారెడ్డి ,చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , హనుమారెడ్డి ,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ రఫీ, రాచర్ల మండల వైసీపీ నేతలు జిల్లా అధికార ప్రతినిధి బి దేవదాసు, సి ఆర్ ఐ మురళి ,జెడ్పిటిసి సభ్యులు శ్రీరంగం ,పి భూపాల్ ,తదితరులు పాల్గొన్నారు. అర్ధవీడు మండల వైసీపీ నేతలు సిహెచ్ వి కృష్ణారెడ్డి, ఏరువ రంగారెడ్డి, కృష్ణారెడ్డి ,మాజీ మండలాధ్యక్షులు రవికుమార్ యాదవ్,,బేస్తవారిపేట మండల వైసీపీ నేతలు ఎంపీపీ ఓసూరారెడ్డి, మల్లెల శేఖర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రాజయ్య ,మండల కన్వీనర్ శ్రీధర్ ,కంభం మండల వైసీపీ నేతలు సోషల్ మీడియా ప్రతినిధి మెట్టు శివారెడ్డి, చిన్న కంభం సర్పంచ్ రసూల్ తోపాటు ఆరు మండలాలకు చెందిన పలు వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం కోసం ఈనెల 18న ధర్నా

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 12**



సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం, దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ ఈనెల 18వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల పై దాడులు మితిమీరి పోయాయి అన్నారు. దేశంలో మతోన్మాత పాలన సాగుతుందన్నారు. అణచివేత, అంటరానితనం, కుల, మత వివక్ష, హింస పెట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ కను సన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఈనెల 18న ఒంగోలు లో జిల్లా కార్యాలయం వద్ద, మార్కాపురం, కనిగిరి ఆర్.డి.ఓ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలలో సిపిఐ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బీసీ సంఘాల నేతలు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు.

## పూర్వ విద్యార్థుల దాతృత్వం

### స్నేహితుని కుమారుడు మృతి చెందాదని



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 12**

శ్రీ వివేకానంద కళాశాల 83-85-88 బ్యాచి పూర్వ విద్యార్థిని, విద్యార్థులు వారితో చదువుకున్న పూర్వ విద్యార్థి పి కొండలరావు రెండో కుమారుడు దినేష్ విజయవాడ కృష్ణా నదిలో కార్తీక మాసంలో కృష్ణనదికి స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది సమాచారం తెలుసుకున్న పూర్వవిద్యార్థుల గ్రూపు మిత్రులు బృందం కొండలరావు కుటుంబమునకు 35 వేల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మిత్రులు సూర్య సుబ్బరాయుడు, కె పి. కాశయ్య, దుర్గ రంగస్వామి రెడ్డి , బాబావలి, చెక్క శ్రీనివాసులు, పోలయ్య దహన సంస్కారం లకు పాల్గొని ఆ యొక్క పైకమును అందజేశారు.

## భవిత సెంటర్‌పై ఆకస్మిక తనిఖీ



**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 12**

పుల్లల చెరువు మండలంలోని భవిత సెంటర్‌ను జిల్లా ఐఈ కో-ఆర్డినేటర్ నాగేంద్ర నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్‌లో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి శక్తి, సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించారు.పాఠశాల సిబ్బంది రికార్డులను శ్రద్ధగా నిర్వహిస్తున్నారని ప్రశంసించిన ఆయన, టాబ్‌లను వినియోగించి విద్యాబోధనను మరింత సులభతరం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూర్ణయ్య, ఐఈఆర్‌పీ రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన మన్నేపల్లి శ్రీనివాసులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 12**

పీసీపల్లి మండలంలోని లింగన్నపాలెం గ్రామంలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు .ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కలిసిన అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి ఫలితంగా కనిగిరి అభివృద్ధి దిశగా చేపడుతున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. లింగన్నపాలెం గ్రామం వద్ద 20 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల రూపాయలతో పరిశ్రమల పార్కు గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణాభివృద్ధికి మార్గ దర్శకమవుతాయని అన్నారు.

## నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకట భాస్కర్

**పుల్లలచెరువు పెన్ పవర్ నవంబర్ 12**



పుల్లలచెరువు మండలం నూతన ఎంఈఓగా ఎం వెంకట భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కంభం ప్రభుత్వ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళాభివృద్ధి పట్ల ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

### జిల్లా ప్రాజెక్టు అధికారి లక్ష్మీరెడ్డి

**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 12**

రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా డిఆర్ డి ఎ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మీరెడ్డి చెప్పారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వార్షిక ప్రణాళిక, వ్యాపార అభివృద్ధి గురించి మహిళలకు మహిళలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బుధవారం నాడు జరిగిన రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అభివృద్ధి పరిచేందుకు వివిధ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఆయా పథకాలను అర్హులైన మహిళలు సద్వినియోగపరుచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే, సమాజం కూడా ఆశించిన మేరకు అభివృద్ధి సాధిస్తుందని లక్ష్మీరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 11 మండలాలకు చెందిన సిబ్బందితోపాటు పొదిలి మండల సమాఖ్య ఈసీ సభ్యులు, వెలుగు ఏపీఎంలు, సీసీలు, ఎల్సీలు, అకౌంటెంట్లు, పొదిలి వెలుగు ఏపీఎం గోపాలకృష్ణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహ రున్ని సాబేగం, జిల్లా ఐబి యాంకర్ పర్సన్ ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

### మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి





**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 12**

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగపరుచుకోవాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. బుధవారం నాడు మండలంలోని సూదనగుంట, తుమ్మగుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలను వినియోగించడం ద్వారా వ్యవసాయ అభివృద్ధితోపాటు ఆర్థికంగా ఎదగాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. వ్యవసాయపరంగా ఎటువంటి సందేహాలు ఉన్న, వ్యవసాయ శాఖ అధికారు ల దృష్టికి తీసుకుని వచ్చి, అవసరమైన సలహాలు సూచనలు పొందాలని వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన ప్రజా ఆందోళన -మార్కాపురంలో భారీ నిరసన ర్యాలీ

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై భగ్గుమన్న యువత

### ప్రజా వైద్యం పేదల హక్కు అంటూ నినాదించిన మహిళలు

### పాల్గొన్న అన్నా రాంబాబు, వెన్నా హనుమారెడ్డి, జంకే వెంకటరెడ్డి




**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ నవంబర్ 12**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ పోరు కార్యక్రమంను బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి మార్కాపురం నియోజకవర్గం సమన్వయకర్త అన్నా రాంబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకే వెంకటరెడ్డి పాల్గొన్నారు. స్థానిక కోర్టు సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ కు మెమోరాండం అందజేసారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు, వెన్నా హనుమారెడ్డి, జంకె వెంకటరెడ్డిలు మాట్లాడుతూ మెడికల్ కాళాశాలలను ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వద్దు ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ముద్దు అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎద్దేవా చేశారు. ఓ విద్యార్థి వైద్య విద్య పూర్తి చేయాలంటే కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. అలాంటిది 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు జగన్ అనుమతులు సాధించి నిర్మాణాలు మొదలెట్టి ముందుకెళ్తే చంద్రబాబు నాయుడు వాటిని ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద పిల్లలకు ఇక వైద్య విద్య కలగా మిగలనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రజా కంటక పరిపాలనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని అన్నారు. రేపటి ఎన్నికల్లో మరోసారి ప్రజలు జగన్మోహన్ రెడ్డికి బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. జగన్ సంక్షేమ అభివృద్ధి రాజ్యం రావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై దశలవారీగా తమ పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు, విద్యార్థి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లోనే ఉపాధి హామీ పనుల ప్రణాళికలు సిద్ధం చేయాలి

ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 12**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనులను గ్రామస్థాయిలోనే గుర్తించి, ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి చేపట్టబోయే పనులను ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రజల సూచనలతో పనులను గుర్తించి ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. అలాగే ఉపాధి కూలీలందరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కేవైసీ పూర్తి చేయని ఉపాధి శ్రామికులకు హాజరు నమోదు చేయబడదు. అందువల్ల ప్రతి ఒక్కరు తక్షణమే ఈ ప్రక్రియను ముగించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ఏపీవో సుబ్బారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

చెరుకుపల్లి వెంకటరెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 12**

ప్రతి గ్రామీణ కుటుంబానికి సురక్షితమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామ పరిధిలో ఎస్.టి కాలనీలో జల జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న త్రాగునీటి పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వము కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో ఈ ప్రణాళికను రూపొందించి, గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో ప్రత్యేక నిధులు కేటాయించడంతో ఉప్పలపాడు గ్రామంలో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసి కాలనీవాసులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్.టి కాలనీ వాసులు తమ ప్రాంతానికి త్రాగునీటి సదుపాయం అందించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు నాయుడిని కలిసిన యన్ సి మాలకొండయ్య

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమమునకు విచ్చేసిన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను వి బైలు మాజీ సర్పంచ్ మండల టిడిపి సీనియర్ నాయకుడు యన్ సి మాలకొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న మాలకొండయ్య మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గానికి ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయడం శాసనసభ్యుడు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గారి కృషికి ప్రతిఫలంగా నిలిచిందని, ఈ పార్క్ వల్ల స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. కనిగిరి నియోజకవర్గ గ్రామీణ ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పథంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలకు మాలకొండయ్య కృతజ్ఞతలు తెలిపారు. కనిగిరి ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న శాసనసభ్యుడు ఉగ్ర నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.



# పేదవాళ్లకు వైద్యం అందుతుంటే చంద్రబాబుకు కడుపుమంట

మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ర్యాలీ నిరసన -భారీగా పాల్గొన్న నియోజకవర్గ వైస్సార్సీపీ శ్రేణులు

ఉద్యమాన్ని ఉద్రుతం చేస్తామని హెచ్చరిక -ప్రభుత్వ నిర్ణయంవెనక్కు తీసుకోవాలి.. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్








**ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 12**

పేదలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందాలని, పేద, మధ్యతరగతికి చెందినవారు వైద్య విద్యను అభ్యసించాలని వై యస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో 17మెడికల్ కళాశాలలను తీసుకువస్తే, కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు నాయుడు ప్రైవేటి కరణ చేయడం దుర్మార్గమని, పేదవాళ్లకు వైద్యం అందుతుంటే చంద్రబాబుకు కడుపుమంట ఎందుకని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నియోజకవర్గ నాయకులతో, కార్యకర్తలతో పట్టణంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు పరిమితి సంఖ్యలో నిబంధనలకు లోబడి కార్యక్రమం చేపట్టాలని ఆంక్షలు విధించిన పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదల ఆరోగ్య భద్రత కోసం వై యస్ జగనన్న 17మెడికల్ కళాశాలలను తీసుకువస్తే, వాటిని ప్రైవేటు వారికి దారదత్తం చేసి లక్షల కోట్ల రూపాయల సంపదను దోచేయాలనీ కుట్ర చేస్తున్నారని, ఈ దోపిడీని అడ్డుకుంటామని హెచ్చరించారు. అయిదు వేల కోట్లరూపాయలు ఖర్చు చేస్తే పూర్తి అయ్యే మెడికల్ కళాశాలలను స్వార్ధపూరీతంగా, దుర్మార్గంగా కార్పొరేట్ బడాబాబులకు కట్టపెట్టడంలొఆర్థిక దోపిడీ కోణం దాగివుందని అన్నారు. ఎక్కడ చూసిన దోపిడీ, దుర్మార్గం, పేదల డబ్బులు కాజేయ డానికి పన్నాగాలు, కొత్త కొత్త పథకాలు కూటమి ప్రభుత్వం చేస్తుందని, మెడికల్ కళాశాలలప్రైవేటికరణ అందులో బాగమని విమర్శించారు. ప్రభుత్వ స్కూల్లను, కళాశాలలను నారాయణలాంటివిద్య వ్యాపారులకు అంటగట్టినెత్తికి ఎత్తుకున్నావని అన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్నప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తే కేసులు పెడతావా, రాజ్యాంగం మాట్లాడే హక్కును, కల్పిస్తే నువ్వు ఎవడివి ఆపడానికి అని మండిపడ్డారు. ఈ రాష్ట్రం నీకు ఎవరైనా రాసిచ్చారా, అధికారం ఉందని కేసులు పెడితే ఊరుకుంటామా, బయపడతమా మీ తప్పులను కడుగుతాం, అని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటి కరణ చేయవద్దని ప్రజల అభిప్రాయాలను సేకరించి గవర్నర్ కుకోటి సంతకాలు ఇవ్వబోతున్నామని అన్నారు. పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ను 20సంవత్సరాలు పాలిం చిన టీడీపీ పూర్తిచేసిందా అని ప్రశ్నించారు. 18మీటరు వైస్సార్సీపీ పూర్తి చేసిందని,దాదాపు రెండు టన్నెల్స్ పూర్తి అయ్యాయని వైస్సార్సీపీ ప్రభుత్వం ఏమి చేసిందో తెలియదా కల్లుపోయాయా అని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో డ్రామాలు ఆడితే మీ బండారం బయటపెడతమని, 16నెలల నుండి నీళ్ల తోడుకుంటున్నారా అని విమర్శించారు. ఫీడర్ కెనాలుకు రంద్రం పడి వందల ఎకరాలు కొట్టుకుపోతే తప్పు ప్రభుత్వానిది కాదా అని అన్నారు. నియోజక వర్గంలొఇండస్ట్రీయల్ పార్కు అని హం గామా చేసారని ఏ పరిశ్రమ పెడుతున్నారో వివరించాలని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అభివృద్ధి అనే కొత్త నాటకానికి తెరలి పారాని అన్నారు. శ్రీశైలంను మార్కాపురం జిల్లాలో కలపాలని సంస్కృతి, సంప్రదాయం, ఆనవాళ్ళుగా బౌగోలిక పరిస్థితులు అనుసంధానంగా ఉన్నాయన్నారు. శ్రీశైలంనుమార్కాపురం జిల్లాలో కలపక పోతే ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని మండల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 12**

పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు %ఇ% గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజానగర్ - ఎన్టీఆర్ కాలనీలో కాకర్ల లక్ష్మిదేవి నూతనంగా నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేయడం 6సంతోషకరమన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో 7190 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరు అయ్యాయని, గిద్దలూరు పట్టణంలో 114 మందికి మంజూరు అయ్యాయన్నారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేశారు. ప్రతీ ఒక్కరూ ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి కూటమి ప్రభుత్వం ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో పేదల ఇంటి కలను నిర్వీర్యం చేశారని, 4.73 లక్షల ఇల్లు రద్దుచేసి పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు. 2.73 లక్షల మంది పేద లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటే నాటి వైసిపి ప్రభుత్వం బిల్లులు చెల్లించక ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల నోట్లో మట్టి కొట్టారని దుయ్యబట్టారు. పేదలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మరోవైపు అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని, నివేశిత స్థలం లేని లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ప్రభుత్వం ఇస్తుందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, హౌసింగ్ డీఈ ఖధీర్ బాషా, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ పట్టణ కౌన్సిలర్లు లోక్కు రమేష్, బిల్లా రమేష్, పట్టణ నాయకులు, అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనులు పరిశీలించిన కమీషనర్ ఈవి రమణ బాబు





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 12**

గిద్దలూరు పట్టణంలో బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ రమణబాబు పారిశుధ్యం పనులను పరిశీలించారు. మార్నింగ్ వాక్ గా ఉదయాన్నే ఆయన పట్టణ వీధుల్లో తిరుగుతూ డ్రైనేజి ల్లో పూడిక తీత పనులు , రోడ్లు ఊడ్చే , పనులు , చెత్త సేకరించే పారిశుధ్య కార్మికుల పనితీరు, చెత్త డంపింగ్ కు తరలించే ట్రాక్టర్ల పని ని పరిశీలించారు. అదే పనిలో భాగంగా వాడల్లో నివాసగృహాల వద్ద నిలబడి ప్రజలతో ఇండ్లలో ఉత్పత్తి అయ్యే చెత్త ఎట్లా వినియోగించుకోవాల అనేదానిపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతారు. బుధవారం నాడు పలుప్రాంతాల్లో పర్యటించారు. ఆయన ప్రచారంలో ప్రధానంగా డ్రైనేజి ల గురించి వివరిస్తారు. డ్రైనేజీలో చెత్తాచెదారం వేయవద్దని, ప్లాస్టిక్ వ్యర్థాలను వేసి మురుగు నీరు ప్రవాహానికి ఆటంకం కలిగించవద్దని , అట్లా డ్రైనేజిల్లో వేయటం వలన మురుగు ప్రవాహానికి ఆటంకం కలిగి ఎక్కడికక్కడ మురుగు నిలిచి దోమలు ఆలవాలం అవుతాయని తెలుపుతారు. కాకుండా చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు చెత్తను అందించాలని వివరిస్తారు. మున్సిపాలిటీలో అన్ని ప్రాంతాలు శుబ్రాంగా ఉంటేనే ఆరోగ్యం మెరుగ్గా ఉంటూ సుఖంగా జీవించగలని అవగాహన కల్పిస్తారు. కాకుండా వీధుల్లో సమస్యలు తెలుసుకొని తనపరిధిలో పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు , పెద్ద మౌలిక వసతుల కల్పన తదితరాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆ కల్పన దిశగా పనిచేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. మున్సిపాలిటి పరిధిలో శివారు గ్రామాలకు కూడా అభివృద్ధి ఫలాలు వెళ్లాలని తమ సంకల్పం అంటున్నారు.

## యర్రగొండపాలెం శాసనసభ్యులుతాటిపర్తి చంద్రశేఖర్ కు శుభలేఖను అందజేసిన వైసీపీ నాయకుడు సి.వి.ఆర్

**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 12**

అయినాముక్కల గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు చిట్యాల వెంకటరమణారెడ్డి( సి.వి.ఆర్ )కుమారుని వివాహ సందర్భముగా శుభలేఖను ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు అందజేశారు. ఈనెల 15వ తేదీన విజయవాడ ఏ కన్వెన్షన్ లో వివాహం జరుగుతున్నందున వివాహ కార్యక్రమానికి హాజరుకావాలని వైసిపి నాయకులతో కలిసి ఆయన శుభలేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి గ్రీవెన్స్ నియోజకవర్గ కన్వీనర్ వెన్నా వెంకటేశ్వర్ రెడ్డి దోర్నాల మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు రావికింది రామారావు మండల మాజీ ఉపాధ్యక్షులు యక్కంటి వెంకటేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.



## వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమ ర్యాలీకి బయలుదేరిన కోవిలంపాడు నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 12**

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి లో జరుగుతున్న వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ కార్యక్రమానికి కోవిలంపాడు వైఎస్ఆర్సిపి నాయకులు కనిగిరి కి బయలుదేరారు. కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపు మేరకు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లికార్జున్ రెడ్డి, శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గి రెడ్డి జయరెడ్డి సూచనలతో ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కోయిలంపాడు లో బుధవారం ఉదయం ర్యాలీని నిర్వహించి ప్రత్యేక వాహనాల్లో ర్యాలీలో పాల్గొనుటకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర్లు, రాచపూడి దానియేలు, సూరి పోగు సుదర్శనం, బద్దిపూడి పోలయ్య, కామాయపల్లి రాంబాబు, రామయ్య, కోల గురుబాబు, కృష్ణారెడ్డి, మస్తాన్, వైయస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి టిడిపి

ఎమ్మెల్యే కందుల





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 12**

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో 15 వ వార్డ్ లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా పేద ప్రజలకు పక్క గృహాల మంజురు పత్రాలను, ఆయా గృహాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినుకొండ ప్రాజెక్టును పూర్తిగా కాకుండానే ప్రారంభించినందుకు వైసిపి నాయకులు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా లేక మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం మోసం చేసినందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా అని ప్రశ్నించారు. మార్కాపురం మెడికల్ కాలేజ్ ని పూర్తి చేసినందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా అని ఎద్దేవా చేశారు. నిజమైన పేదల పక్షపాతి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఇకనైనా వైసీపీ నాయకులు డ్రామాలు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 12**

రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన విరమించుకోవాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు అన్నారు.వైస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైసీపీ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కదిరి బాబురావు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. వైద్య విద్య చదవాలనుకునే పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ 10 కొత్త మెడికల్ కాలేజీ లను పిపిపి పేరుతో ప్రవేటీకరించాలని టిడిపి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమంలో భాగంగా వైఎస్ఆర్ సీపీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సంతకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. వాటిలో ఏడు కాలేజీల నిర్మాణాల పనులు పూర్తికాగా 5 కాలేజీల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. మిగతావి వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల వాటికి అనుబంధంగా ఉండే బోధన ఆస్పత్రుల్లో పేదలకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్య సేవలు అందదంలేదని కదిరి బాబురావు ఆవేదన వ్యక్తం చేసారు. చంద్రబాబు ప్రభుత్వం నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తుందన్నారు దీనిపై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం చేపట్టిందన్నారు.ఇకనైనా చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపి జిల్లా పార్టీ అధ్యక్షులు కె కె రాజు ,ఎమ్మెల్సీ రవీంద్రబాబు ,వైసీపి నాయకులు ,విద్యార్థులు పాల్గొన్నారు .

## సీఐ మాకినేని శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో గిరిరాజు నరసింహబాబు



**సి,ఎస్,పురం పెన్ పవర్ నవంబర్ 12**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవం సందర్భంగా ఈ నెల 16న నిర్వహించబోయే మహా పుష్పయాగం ఏర్పాట్లపై భద్రతా చర్యలను సమీక్షించేందుకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, పామూరు సీఐ మాకినేని శ్రీనివాసరావును బుధవారం సీఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ శ్రీ నారాయణస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామివార్లకు మహా పుష్పయాగం ఘనంగా నిర్వహించనున్నామని, కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉండటంతో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉదయం నుండి రాత్రి వరకు సమగ్రమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆయన సీఐ మాకినేని శ్రీనివాసరావు ను కోరినట్లు తెలిపారు ఈ సందర్భంగా దేవస్థానం తరపున సీఐ మాకినేని శ్రీనివాసరావును స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలన్నీ సకాలంలో పూర్తి చేయండి

### దద్దవాడ గ్రామ సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో సత్యం ఆదేశం.



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 12**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలన్నింటిని సమర్థవంతంగా నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని కొమరోలు ఎంపీడీవో సానికొమ్ము సత్యం దద్దవాడ గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కొమరోలు ఎంపీడీవో ఎస్ సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు దద్దవాడ గ్రామ సచివాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఎంపీడీవో హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ,అగ్రికల్చర్ అసిస్టెంట్ ,వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ,మహిళా పోలీసు ,ఏఎన్ఎం మాత్రమే హాజరులో ఉన్నారు .వీఆర్వో రంగనాయకులు కొమరోలు వెళ్లినట్లుగా పంచాయతీ కార్యదర్శి రమణ ఎంపీడీవోకు తెలిపారు. మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేసి వెళ్లారా అంటూ ఎంపీడీవో ప్రశ్నించారు. ఇక సర్వేయర్ నాలుగు రోజుల పాటు పెట్టి వెళ్లారని , డిజిటల్ అసిస్టెంట్ మెడికల్ లీవ్ పై వెళ్లారని, వెటర్నరీ అసిస్టెంట్ ట్రైనింగ్ కొరకు నంద్యాల వెళ్లారు. ఎనర్జీ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉన్నది. సిబ్బంది సమయపాలన పాటించాలని, గ్రామ సచివాలయం సమయంలో బయటికి వెళ్లే మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేసి వెళ్లాలని, గ్రామ సచివాలయానికి వచ్చే ప్రజలతో సఖ్యతగా, సభ్యతగా వ్యవహరించి వారి సమస్యలు ఓపికగా విని వాటి పరిష్కారాన్ని కృషి చేయాలని ఎంపీడీవో సిబ్బందికి సూచిస్తూ ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల సర్వేలను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ సకాలంలో పూర్తిచేయాలని ఎంపీడీవో వారిని ఆదేశించారు. సర్వేల పట్ల ఉదాసీనత, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందికి జీతాలు నిలుపుదల చేయాలని ఎంపీడీవో సత్యం గ్రామ సచివాలయ కార్యదర్శి కటారు రమణను ఆదేశించారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన బాదినేని పల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డి



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 12**

కొమరోలు మండలం బాదినేని పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డి మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ ను కలిశారు. తన కుమారునికి ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు కానందు వల్ల కళాశాల యాజమాన్యం ఇబ్బందులు పెడుతున్నట్లుగా సమాచారం అందుకున్న ముత్తముల ఎల్లారెడ్డి మంగళగిరి కి వెళ్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి తన సమస్యను విన్నవించారు. అందుకు సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ ఫీజు రీ అంబర్స్మెంట్ మంజూరుకు హామీ ఇచ్చారని ఎల్లారెడ్డి తెలిపారు . కొమరోలు మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నారా లోకేష్ కోరగా, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయని, అంతేకాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కృషి చేస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్నారని ఎల్లారెడ్డి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించారు. అందుకు సంతృప్తి వ్యక్తం చేసిన విద్యా శాఖ మంత్రి కార్యకర్తలే పార్టీకి అధినేతలని, అందువల్ల శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని , పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరినట్లుగా ఎల్లారెడ్డి వివరించారు.

## చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 12**

చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం, రాజ్యాంగం అనుసరించడమనేది దేశంలోని ప్రతి ఒక్క పౌరుని విధి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి అన్నారు. జాతీయ న్యాయ సేవ సేవాధికార సంస్థ ఆవిర్భవ దినోత్సవం బుధవారం నగరంలోని పాఠశాలలందు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోర్టల్ నందు విజేతలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మంచి చెడు మధ్య తారతమ్యం గురించి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా నేర్పించాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న అనేక సంఘటనలను విద్యార్థులకు వివరిస్తూ గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ అనే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించాలని తెలిపారు. అదేవిధంగా న్యాయ సేవ అధికార సంస్థలు అందించే ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కలగజేయడం వలన వారు సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. రవిశంకర్, పి. వీరరాఘవులు, న్యాయవాదులు ప్రమీల రాణి, గ్రేస్ కుమారి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## పుణ్య కర్మలే మోక్ష హేతువులు - భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 12**

ఈ లోకంలో తల్లిదండ్రులకు పుత్ర సంతానం పట్ల ఆపేక్ష అధికం. ఒక్క మగ నలుసు కోసం వారు పడే ప్రయాస అంతా ఇంతా కాదు. పుత్రుడు వంశోద్ధారకుడని .. పుత్రులు లేని దంపతులకు ఉత్తమ గతులు కలుగవని శకుంతల నిండు సభలో రాజైన దుష్యంతునితో పలికిందని భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి పేర్కొన్నారు. ఒంగోలు దక్షిణం బజారులోని శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ఏర్పాటైన ధార్మిక ఉపన్యాస కార్యక్రమంలో శాస్త్రి పలు విషయాల గురించి భక్తులకు వివరించారు. తల్లిదండ్రులు దైవ స్వరూపాలని మహాభారతంలో ధర్మవ్యాధుడు స్పష్టం చేశాడని తల్లిదండ్రుల సేవలో తరించి ఆ పుణ్య విశేషం వల్ల త్రికాలజ్ఞానం పొందగలిగాడని శాస్త్రి వివరించారు. వృద్ధులైన తల్లిదండ్రుల మాట వినకుండా బయలుదేరిన కౌశికుని తపస్సు మధ్యలోనే భగ్న మైందని శాస్త్రి వివరించారు. భాగవతం నవ విధ భక్తి మార్గాల గురించి తెలియ చెప్పిందని శాస్త్రి తెలిపారు. ఎవరికి నచ్చిన మార్గంలో వారు దైవాన్ని ఉపాసించి మోక్షాన్ని ఉత్తమ గతులను పొందవచ్చు అని ప్రబోధించారు. వేణుగోపాలస్వామి ఆలయ నిర్వాహకులు ,అర్చకులు శ్రీనివాసాచార్యులు, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు తదితరులు ఎం వి ఎస్ శాస్త్రిని సత్కరించారు.

## రాచర్లలో కొండచిలువ కలకలం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 12**

రాచర్ల ఈదిగ ప్రాంతం లోని బొడ్డు వెంకట సుబ్బారెడ్డి అరటి తోటలో కొండచిలువ తిరుగుతూ కనిపించింది. భయకంపితులైన తోట యజమాని అటవీశాఖ రెస్క్యూ తెమ్మకు సమాచారం ఇవ్వగా , వెంటనే స్పందించిన రెస్క్యూ టీమ్ బృందం మౌలాలి, ప్రసాద్, శివ, కృష్ణ లు చాకచక్యంగా కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలారు. పాములు, కొండచిలువ లాంటి విషాపురుగులు కనిపిస్తే వాటిని చంపవద్దని తమకు సమాచారం ఇస్తే వాటిని పట్టుకుని అడవిలో వదులుతామని రెస్క్యూ టీమ్ సిబ్బంది తెలిపారు.

## మాలధారణ స్వాములకు భిక్ష వసతి కార్యక్రమం

### దాతలను సత్కరించిన మాలధారణ స్వాములు



**సి.ఎస్. పురం, పెన్ పవర్ నవంబర్12**

మండల కేంద్రంలోని సి.ఎస్. పురం నందు పామూరు రహదారిపై గల అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు బుధవారం భిక్ష వసతి ఏర్పాటును సి.ఎస్. పురం గ్రామానికి చెందిన మారాసుల వెంకట్రావు- అంజలి దంపతులు, కుటుంబ సభ్యులు, సంగిశెట్టి శ్రీనివాసులు-భవాని దంపతులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాలధారణ స్వాములు భిక్షదాత దంపతులను అయ్యప్ప స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. స్వామివారి సకల దేవతామూర్తుల అనుగ్రహం, ఆశీర్వాదం ఎల్లప్పుడూ వారి కుటుంబాలపై ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని, అయ్యప్ప నామస్మరణతో భక్తి వాతావరణాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో భిక్ష దాతల కుటుంబ సభ్యులు, మాలధారణ స్వాములు స్థానికులు పాల్గొన్నారు.

## రైతులు కంపెనీల నుండి అగ్రిమెంట్ పొందాలి

### ఏవో షేక్ మహమ్మద్





**పెన్ పవర్, కంభం నవంబర్ 12:**

వైట్ బర్లి పొగాకు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఆయా కంపెనీల నుండి అగ్రిమెంట్లు తీసుకోవాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ సూచించారు. బుధవారం కంభం మండలంలోని తురిమెళ్ళ మదారుపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిచారు. వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్. ఆయన రైతులతో మాట్లాడుతూ వైట్ బర్లి పొగాకు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు తప్పని సరిగ సంబంధిత కంపెనీలు నుండి అగ్రిమెంట్లు తీసుకొని మాత్రమే సాగు చేయాలని తెలిపారు. వరి పంటను పరిశీలించి మాను కాయ తెగులు ఆశించకుండా కోర్బెండిజిమ్ 1గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి, తెగులు ఉధృతి అధికంగా ఉంటే ప్రోపికోనజోల్ వన్ ఎం.ఎల్ నీటి లో కలిపి ఎకరానికి 200 చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## 14 నుండి అఖిల భారత సహకార వారోత్సవాలు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 12**

72వ అఖిల భారత సహకార వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పి. రాజబాబు ఆవిష్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం అనంతరం డిస్టిక్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ డి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఈనెల తేదీ 14 నుండి 20 వరకు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలకు సంబంధించి ప్రధాన అంశం ఆత్మ నిర్భర భారత్ సాధకాలుగా సహకార సంఘాలు సహకార వారోత్సవాలు జతపరచబడిన పట్టికలో తెలిపిన విధముగా ఏడు సహకార సంఘాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా లోని అన్ని సహకార సంఘాల్లో ఏడు రంగుల సహకార పతాక ఆవిష్కరణ, సహకార ప్రతిజ్ఞ, సహకార ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాలా సాధ్యం

## పొదిలి ఏ ఎం సి చైర్మన్ ఇమాంస స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 12**

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాలా సాధ్యపడుతుందని పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస చెప్పారు. బుధవారం నాడు పట్టణంలోని మూడవ సచివాలయం పరిధిలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద మంజూరైన 109 పక్కా గృహాల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎఎంసి చైర్మన్ ఇమాంస మాట్లాడుతూ పేద వర్గాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ప్రతి పేదవానికి కూడు, గుడ్డ, గూడు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన పేదలు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని ఏయంసి చైర్మన్ డాక్టర్ ఇమాంస సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ జి వెంకటరెడ్డి, తెలుగుదేశం నాయకులు, యూనిట్ ఇంచార్జ్ ఎండి గౌస్, నాయకులు పాశం సుబ్బయ్య, షేక్ మహబూబ్ బాషా, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శనగ విత్తనాలు పంపిణీకి ముందస్తు నమోదు తప్పనిసరి

## వ్యవసాయాధికారి పి మధుబాబు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 12**

శనగ పంట విత్తనాలు కావలసిన రైతులు తప్పనిసరిగా ఆయా సచివాలయాలలో గ్రామ వ్యవ సాయ సహాయకుల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు తెలిపారు. క్వింటా 7800 రూపాయలు సబ్సిడీ 1950 పోను రైతులు క్వింటాకు రూ. 5850 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అనంతరం అరివేముల, కొండబోయినపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కంది, మినుము మరియు వరి పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. రైతు సేవా కేంద్రాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని 2025 ఖరీఫ్ వంటకాలానికి ఈ పంట నమోదుకు ఈ నెల 13వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు రమేష్ మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజల మంచి కోసమే కోటి సంతకాల ఉద్యమం

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జీ పెన్ పవర్ నవంబర్11**

మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకుని ప్రజలకు మంచి చేయడానికి వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టారని తొమ్మిదో వార్డు కౌన్సిలర్ సిరాజ్, వార్డు అధ్యక్షులు వెంకట్, సాయి అన్నారు. బుధవారం మార్కాపురం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో గృహాలకు వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు జరిగే నష్టాలను వివరిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్యను అందించాలన్న సంకల్పంతో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాలను తీసుకొచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడం దారుణం అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.





# గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి కే రమణారెడ్డికి ఘన స్వాగతం

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 12**

నూతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్ర వైసిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించేందుకు బుధవారం కొమరోలు కు వచ్చిన గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డికి ,రాష్ట్ర వైసీపీ కార్యదర్శి కసిరెడ్డి రమణారెడ్డి కి కొమరోలు మండల వైసీపీ నేతలు కార్యకర్తలతో పాటు మిగిలిన 5 మండలాల వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు నూతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా తాసిల్దారులకు వినతిపత్రం సమర్పించే కార్యక్రమాల్లో భాగంగా, బుధవారం కొమరోలు కు గిద్దలూరు, రాచర్ల, బేస్తవారిపేట, కంభం ,అర్ధ వీడు మండలాల నుంచి తరలివచ్చిన వైసీపీ శ్రేణులతో కలిసి కుందూరు నాగార్జున రెడ్డి ,కసిరెడ్డి రమణారెడ్డి తదితర నేతలు కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య కు వినతి పత్రం సమర్పించారు.



అంతకుముందు తాసిల్దార్ కార్యాలయ గేటు సమీపంలో కుందూరు నాగార్జున రెడ్డి ,కసిరెడ్డి రమణారెడ్డి తదితర అగ్ర నేతలకు 6 మండలాలకు చెందిన వైసీపీ శ్రేణులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు .ఆ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యకర్తలు జై జగన్ ,జై నాగార్జున రెడ్డి, జై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటూ పెద్ద ఎత్తున చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. అనంతరం



నేతలు కార్యకర్తలు తాసిల్దార్ కార్యాలయం ముఖద్వారం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ వెంకటయ్య కు వినతిపత్రం సమర్పించారు. వైసీపీ చేపట్టిన తాసిల్దార్ వినతి పత్రం అందించే కార్యక్రమాలను కొమరోలు పోలీసులు పర్యవేక్షించారు.

# కందుకూరులో అవినీతి రాజ్యమేలుతుంది

## అవినీతిలో కూరుకుపోయిన ఎమ్మెల్యే ఇంటూరి -తప్పుడు కేసులకు భయపడేది లేదు

## మండలాలలో ఇన్చార్జిల పాలన -ఎమ్మెల్యే ఇంటూరిపై బుర్రా ఘాటు వ్యాఖ్యలు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 12**

కందుకూరులో అవినీతి రాజ్యమేలుతుందని అవినీతిలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూరుకుపోయారని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైకాపా ప్రజా ఉద్యమ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మండలాలలో తన అనుచరులను ఇన్చార్జిలుగా పెట్టి కమిషన్ వసూలు చేస్తున్నారని అన్నారు. మండలాలలో అధికారుల కార్యాలయాలలో ఎమ్మెల్యే అనుచరులు హుకుం జారీ చేస్తూ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. మండలంలో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు ఉండగా వీరికి ఏం పని అన్నారు. ఎమ్మెల్యే బియ్యం బహిరంగంగా అమ్ముకుంటున్నారని ఇసుక, మద్యం, మట్టి తదితర పనులలో భారీగా ముడుపులు తీసుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి ఎక్కడా లేదని వెంకటాద్రిపాలెం రోడ్డు వేసిన వెంటనే తారు లేచి గుంతల మయం అయిందని టిడిపికి చెందిన కార్యకర్తలే సోషల్ మీడియాలో పెట్టారని ఇంక ఎక్కడ అభివృద్ధి ఉందని అన్నారు. నాసిరకంగా పనులు చేస్తూ కమిషన్లు దండుకుంటున్నారని అన్నారు. పట్టణ అధ్యక్షుడు ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ రఫీ కక్షపూరిత ధోరణితో అధికార పార్టీ ఎమ్మెల్యే వ్యవహరించడం దుర్మార్గమైన విషయం అని అన్నారు. న్యాయబద్ధంగా బిఎస్ఎన్ఎల్ టెండర్ను దక్కించుకొని లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వ్యాపారం చేసుకుంటే వ్యాపారస్తులను రోడ్డును పడేసే విధంగా అధికారి పార్టీ అండదండలతో మున్సిపాలిటీ వారు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ గా ఉండి ప్రజల పక్షాన నిలబడినందుకు వ్యక్తిగతంగా రఫీ పై తప్పుడు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గత 20 సంవత్సరాల క్రితం కందుకూరులో టిడిపి చేసిన రౌడీయిజం, లూటీలు, హత్యల తో బెంబేలెత్తిన ప్రజలు అవన్నీ మరిచి ఇంటూరిని గెలిపిస్తే ఆ పరిస్థితులను మరల పునరావృతం చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీలో ఏకపక్షంగా వర్కులు యిస్తున్నారని అన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని మీరు చేసే అవినీతిని మేము ప్రశ్నిస్తే మాపై బురద చల్లుతున్నారని మీరు చేసే అవినీతి మొత్తం రికార్డు అవుతుందని మీడియా సమక్షంలో అవినీతిని ప్రజలకు వివరిస్తామని అన్నారు.

# పదవీ విరమణ రోజే ఉద్యోగులకు పూర్తి బకాయిలు చెల్లించాలి

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 12**

ఉద్యోగ పదవీ విరమణ రోజే ఉద్యోగులకు సంబంధించిన పూర్తి బకాయిలు ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ రిటైర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ఇంజనీరింగ్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా యూనిట్ తరఫున బుధవారం కందుకూరు డివిజన్ కు వచ్చారు. పదవీ విరమణ చేసిన వారిని సభ్యులుగా చేర్చుటకు కమిటీ వారు టూరు ప్రోగ్రాం నిర్వహించుచు ప్రస్తుతం కందుకూరు డివిజన్ లో పదవీ విరమణ చేసిన వారిని సభ్యులుగా



చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవీ విరమణ ఉద్యోగికి ఏదేని సమస్యలున్నాయెడల జిల్లా కమిటీ దృష్టికి తీసుకు వచ్చిన ఎడల సమస్యలకు పరిష్కారం కు కృషి చేస్తామని అన్నారు. పదవీ విరమణ ఉద్యోగికి హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. పదవీ విరమణ ఉద్యోగులు ఫ్యామిలీ పెన్షన్ పొందువారు లైఫ్ సర్టిఫికేట్ నిమిత్తము జనవరి 1 2026 నుండి ఫిబ్రవరి 28.2026 వరకు మాత్రమే రెన్యువల్ చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంనకు ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్ రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీ పి.సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ సి.ఎం. వర కుమార్, మంచిరాజు వెంకట మురళీ మోహన్, మాలకొండయ్య, పొనుగోటి మాలకొండయ్య,ఆగస్టీన్,అంకయ్య, ఇంటూరి మాల్యాద్రి, హస్సన్ సాహెబ్,అలఫ్రెడ్,తదితరులు పాల్గొన్నారు.

# చెన్నై స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో ప్రకాశం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 12**

చెన్నైలోని ప్రముఖ సంస్థ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, కందుకూరు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో 30మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు. మూడు దశల కఠినమైన ఎంపిక ప్రక్రియ అప్టిట్యూడ్ టెస్ట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్.ఆర్ రౌండ్‌లలో విద్యార్థులు తమ సాంకేతిక జ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో ప్రతిభ చూపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి ?3 లక్షల ప్యాకేజ్ ప్రకటించగా, ఈ నియామకాన్ని సంస్థ హెచ్.ఆర్‌లు శబనేశ్ రుబేశ్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ మాట్లాడుతూ, మా విద్యార్థులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వారి విజయమే మా కళాశాల ప్రతిష్టను నిలబెట్టే బలం. ఈ ఫలితం నాణ్యమైన బోధనకు నిదర్శనం అని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. రవి కుమార్




మాట్లాడుతూ, ఈ అద్భుత ఫలితానికి విద్యార్థుల కృషి, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ టీమ్ శ్రమ కారణం. ఇది విద్యార్థుల కెరీర్‌లో బలమైన ఆరంభం అవుతుంది అన్నారు. ఈ విజయవంతమైన డ్రైవ్‌ను అకాడమిక్ ఇన్‌చార్జ్ మీరవలి, డా. విక్రమ్, సహిత్య, సుమలత, మరియు భరద్వాజ్ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

# ఆక్స్ ఫర్డ్ విద్యార్థినిను అభినందించిన డిఎస్పి

**కందుకూరు పెన్ పవర్ నవంబర్ 12**

అండర్ 19 జాతియస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన ఆక్స్ ఫర్డ్ విద్యార్థిని లక్ష్మీ అక్షరను కందుకూరు డిఎస్పి సి.హెచ్.వి.బాలసుబ్రమణ్యం అభినందించారు. అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మొన్న కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కందుకూరుకు చెందినటువంటి బి. లక్ష్మీ అక్షర బంగారు పతకం సాధించి ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ



వరకు జమ్మూ కాశ్మీర్లో జరగబోవు జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయిందని జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్.కె అబ్దుల్ సలాం తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారిణి అక్షరను కోచ్ పి.అఖిల్ ని డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం , జిల్లా అధ్యక్షులు ఉన్నం వీరాస్వామి , ఆక్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు , డైరెక్టర్ బాల భాస్కర్, డైరెక్టర్ నరేంద్ర, కార్యదర్శి అబ్దుల్ సలాం తదితరులు అభినందించారు.

# రహదారి భద్రత నియమాలు పాటించాలి

## - ఉప రవాణా కమిషనర్ సుశీల



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 12**

రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల పేర్కొన్నారు. బుధవారం కాంట్రాక్ట్ క్యారియర్ బస్సులు, స్కూల్ బస్సుల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు, స్కూలు.. కాలేజీ బస్సుల డ్రైవర్లకు ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలో రహదారి భద్రతా నియమాలపై , డ్రైవర్ల యొక్క ఆరోగ్య పరిస్తితులపై అవగాహన కార్యక్రమం కిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, ఒంగోలు వారి సౌజన్యముతో హెల్త్ చెక్ అప్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 200 మంది బస్సు డ్రైవర్లు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు కె రామచంద్ర రావు, ఏ. కిరణ్ ప్రభాకర్, ఎల్. సురేంద్ర ప్రసాద్, ఎన్ జగదీశ్, సహాయ మోటారు వాహన తనిఖీ అధికారులు కే. జయప్రకాష్, యు. ధర్మేంద్ర, మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# మునిసిపల్ పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 12**

సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలు భీమరాజు వీధిలోగల మునిసిపల్ ప్రైమరీ పాఠశాలకు ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ చేతుల మీదుగా మినరల్ వాటర్ ప్లాంట్ అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన మంచినీరు అందించుటకు ట్రస్టు ద్వారా 40 వేల రూపాయలు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని తెలిపారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ట్రస్ట్ వితౌదికంగా సాయం చేస్తున్న సంగతిని ఆయన గుర్తు చేశారు అదేవిధంగా ట్రస్టు తరుపున త్వరలో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కొరకు ఆర్థిక సహకారం అందిస్తామని ప్రకటించారు. ముందుగావిద్యార్థులకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నత్తల ఝాన్సీ రాణి, నంబూరి శ్రీరాములు, టీచర్ అడుసుమల్లి అనిత, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆలీబాబా, పివిఆర్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం రాధిక, పాఠశాల సిబ్బంది షేక్ అన్వర్, ఎం. సంపూర్ణ, కొత్తపట్నం హైస్కూల్ మాస్ టీచర్ సిహెచ్ కోటేశ్వరరావు, విశ్రాంత తెలుగు టీచర్ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఘనంగా మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు వేడుకలు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 12**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కూమారులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు వేడుకలను బుధవారం మాగుంట అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా బెజవాడ సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఉదయం రాంనగర్ 2 వ లైనులోని మాగుంట కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు రాఘవరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట, బైపాస్ రోడ్డులోని సమతా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. తదుపరి, పట్టణంలోని నాలుగు అన్నా కాంటీన్లలో స్వంత నిధులతో పేదలకు భోజనాలు ఏర్పాటుచేశారు. సాయంత్రం పూట ఉచిత బోజనాల గురించి పేదలకు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో బెల్లం సత్యనారాయణ, తాతా ప్రసాద్ , కుప్పా రంగనాయకులు, పాలపర్తి శ్రీనారెడ్డి, యత్తపు కొండారెడ్డి, దివి రమేష్, వాకా సంజీవరెడ్డి, కండే శ్రీనివాసారావు, ఉలవ గోపి, అయినాబత్తిన కృష్ణారావు (కిట్టు), ఆత్మకూరి బ్రహ్మయ్య, ఏ.వి. రమణారెడ్డి, తాతా కన్నా, గుమ్మడి రఘు, వి.సి. రెడ్డి, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కాకుమాను సాగర్, కొర్రపాటి శ్రీనివాసరావు , బలగాని కోటేశ్వరరావు, వి.సి. రెడ్డి, యత్తపు కాశి రెడ్డి, కొసనా గురుబ్రహ్మం, షేక్ అన్సర్ బాషా, వీరవల్లి వీరశేఖర్, అంబటి వెంకటేశ్వరరెడ్డి, కాకుమాను కుమార్, కళ్యాణ్ చక్రవర్తి, బి. రామకృష్ణ, కైపు రమణారెడ్డి, నాదెండ్ల సుధాకర్ , పెదమల్లు ప్రసాద్, మురికిపూడి సుధాకర్, మిట్టా కోటిరెడ్డి, కుమారి అనిలాకుమారి, సింగర్ నాగేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమాన్ని పటిష్టవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ శ్రీనివాస్**



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 12**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన కార్యక్రమాన్ని అధికారులు పటిష్టంగా నిర్వహించాలని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జే శ్రీనివాస్ కోరారు. బుధవారం నాడు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో జనాభా గణన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు జనాభా కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. అందులో భాగంగా సర్వే జరిపి ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు పొందుపరచాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన పలు విషయాలను ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, జనాభా గణన అసిస్టెంట్ డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు, మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి, పొదిలి నగర కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి, జనాభా గణన అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14 నుండి 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**– కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 12**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రచార కరపత్రాలను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆయన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు ఈనెల తేదీ 14 నుండి 20 వరకు కార్యక్రమాలు జరుగుతాయని ప్రకాశం జిల్లా కార్యదర్శి జీవి శివారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం ఇన్చార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కె. సంపూర్ణ కాళహస్తి, కమిటీ సభ్యులు డాక్టర్ మధుర కవి బందికట్ల నాగేశ్వరరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది టి కృష్ణవేణి పాల్గొన్నారు.

## బుర్రాకు కృతజ్ఞతలు తెలిపిన నూతన యువజన విభాగం, మైనార్టీ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, షాకీర్

**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 12:**



మండల పార్టీలో నూతన పదవులు పొందిన కొర్సుపాటి రవికాంత్ రెడ్డి, సయ్యద్ షాకీర్ లు కందుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ ను బుధవారం మర్యాద పూర్వకంగా కలసి మండల పార్టీ పదవులలో తమకు స్థానం కల్పించనందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ కు పుష్పగుచ్ఛం అందజేసి వారు శాలువాతో సత్కరించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఖాళీ పదవులను పూరించాలని ఆదేశాలు రావడంతో, మండల పార్టీ పదవులకు నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ ఆధ్వర్యంలో నూతన సభ్యులను ఎన్నుకున్నారు. ఈ నూతన మండల పార్టీ పదవులలో గుడ్లూరు



మండల యువజన విభాగం అధ్యక్షులుగా కోర్సుపాటి రవికాంత్ రెడ్డిని నియమించగా, గుడ్లూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గా సయ్యద్ షాకీర్ ను నియమించారు. ఈ సందర్భంగా వారు బుర్రా ను మర్యాదపూర్వకంగా కందుకూరు వైసీపీ కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. తనను కలసిన నూతన మండల పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులకు బుర్రా శుభాకాంక్షలు తెలిపి, వైసీపీ పార్టీకి తమ వంతుగా బాధ్యతగా కృషి చేసి, పార్టీని మరింతగా ముందుకు తీసుకువెళ్లాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల నాయకులు ఈర్ల వెంకటేశ్వర్లు, గొర్ల రమేష్, కంపరాజు సాంబాశివరాజు, బిల్లా రమణయ్య, యరగర్ల నరసింహారావు, కాపులూరి మధుసూదన్, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంతకాలే ప్రజా వ్యతిరేకత

**కోటి సంతకాల కార్యక్రమం లో ఎమ్మెల్యే తాటిపర్తి**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 12**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణచేయడంపై ప్రజలు పెద్దఎత్తున వ్యతిరేకస్తున్నారని, ప్రజలు చేసే సంతకాలు ప్రభుత్వం చేపట్టిన దుర్మార్గపు చర్యకు వ్యతిరేకం అని అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ,ప్రజా ఉద్యమం,రచ్చబండ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యం కోసం వైసిపి ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మిస్తే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు.దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ పేద ప్రజలపై లేదని మండిపడ్డారు.అనంతరం నాయకులు,కార్యకర్తల నుండి సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంత కిరణ్ గౌడ్,జెడ్పీటిసి విజయ్ బాస్కర్,మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి,పట్టణ అధ్యక్షుడు కందురి కాశి విశ్వనాద్,ఓబుల్ రెడ్డి,గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వన సమారాధన సంస్కృతి, సంప్రదాయాల పునరుద్ధరణకు ప్రతీకగా నిలుస్తుంది...

**ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా...**




**శంఖవరం, సిటిజన్ టైమ్స్, నవంబర్ 12**

పరమేశ్వరునికి అత్యంత ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాసం భక్తికి, పుణ్యానికి సంకేతం. ఈ మాసంలో వన సమారాధన చేయడంసంస్కృతి, సంప్రదాయాల పునరుద్ధరణకు ప్రతీకగా నిలుస్తుంది అని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. మండలం లోని కత్తిపూడి గ్రామంలోని మచ్చా రాజు పొలంలో బుధవారం ఘనంగా నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రత్యేక ఆతిథ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వన సమారాధనలో భాగంగా స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించి, భగవంతుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఉసిరి చెట్టు క్రింద ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హరినామ స్మరణ, దీపారాధన, హరతులు భక్తి భరితంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ "పరమేశ్వరునికి అత్యంత ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాసం భక్తికి, పుణ్యానికి సంకేతం. ఈ మాసంలో వన సమారాధన చేయడం, స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం ద్వారా మనకు ఆధ్యాత్మిక శాంతి, సత్సంకల్పాలు కలుగుతాయి. ఉసిరి చెట్టు వద్ద జరిపే వన సమారాధన మన సంస్కృతి, సంప్రదాయాల పునరుద్ధరణకు ప్రతీకగా నిలుస్తుంది," అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్న ఈశ్వరుడు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ బద్దిమణి రామారావు, టిడిపి మండల అధ్యక్షులు ఈగల దేవుళ్ళు, జనసేన మండల అధ్యక్షులు గాబు సుభాష్, సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, ఆత్మ కమిటీ సభ్యులు కరణం సుబ్రమణ్యం, నాయకులు సాధనాల లక్ష్మీ బాబు, కేలంగి జనార్ధన్, నాయుడు ఈశ్వరరావు, ప్రగడ మహేష్, తోట అప్పారావు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లు లేని పేదలు నవంబరు 30 లోపు ధరకాస్తు చేసుకోవాలి

## హౌసింగ్ ఈఈ ఎస్.మాధవరావు

**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 12**



ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ క్రింద ఇళ్లు లేని పేదలకు గృహ వసతి కల్పించేందుకు గ్రామాలలో సచివాలయ సిబ్బంది నుండి ఒక ఎనిమరేటర్ను గుర్తించి వారిచే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించి నవంబర్ 30 తేదీలోగా తప్పనిసరిగా లబ్ధి పొందాల్సినవారు ఈ మొబైల్ యాప్ లో ఎన్రోల్ చేయించుకోవాలని హౌసింగ్ ఈఈ ఎస్.మాధవరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో ఈ విషయంపై మాట్లాడారు. హౌసింగ్ ఈఈ మాధవరావు మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎన్రోల్ కానీ వారికి, దారుల జాబితా లోనికి రానివారికి గృహ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా అందించేటువంటి లబ్ధిని కోల్పోవాల్సి వస్తుంది కాబట్టి ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవారు ఈ పథకం ను వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం చేస్తున్నందున ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాల్సిందిగా కోరడమైనదన్నారు.

దరఖాస్తుదారులు గ్రామ సచివాలయాల్లో వారి వివరాలతో దరఖాస్తులు సమర్పించవలెనన్నారు. దరఖాస్తుదారులు ప్రధానంగా వారి యొక్క ఆధార్, రేషన్ కార్డు, ఇంటి పట్టా, బ్యాంక్ వివరాలు, ఫోటోలు సమర్పించాలన్నారు. సచివాలయ ఎన్యుమరేటర్లు స్థలాలను పరిశీలించి, పునాది, లింటల్, స్లాబ్, తుది దశల వారీగా నిధులు విడుదల చేస్తారన్నారు. వీటికి అర్హతగా సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేకపోయిన వారు మాత్రమే అర్హులని, ఆర్థిక ఆదాయం ప్రభుత్వ నిబంధనలకు సరిపోవాలని, గడువు ముగిసే లోపు దరఖాస్తు చేయాలన్నారు. ఈ పొడిగింపు పేదలకు గృహ నిర్మాణ సౌకర్యాలు సమకూర్చడంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను ఇల్లు లేని పేదలందరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ తో పాటు ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మునగపాడులో పొలం బడి కార్యక్రమం

**కంది పంటపై రైతులకు అవగాహన**



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 12**

కొనకలమిట్ల మండలంలోని మునగపాడు గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాశ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కంది పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని,అవసరానికి మించి క్రిమిసంహారక మందులు వాడరాదని సూచించారు.ఇలా చేస్తే సాగు ఖర్చు తగ్గించుకోవడంతో పాటు,పురుగు మందుల అవశేషాలు లేని పంట ఉత్పత్తులు సాధ్యమవుతాయని మార్కెట్లో అధిక ధరకు అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం కంది మొగ్గ దశలో ఉందని ఈ దశలో పురుగు గుడ్లను నివారించేందుకు లీటర్ నీటికి 3 మిల్లీ లీటర్ల వేపనూనె లేదా 2.5 మిల్లీ లీటర్ల క్లోరిపైఫాస్ మందును పిచికారీ చేయాలని సూచించారు.ప్రతి రైతు మొదటి దశలో వేపనూనె పిచికారీ చేయడం తప్పనిసరి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విక్రం,గ్రామ వ్యవసాయ సహాయకులు మిడతల శీను,విష్ణువర్ధన్ రెడ్డి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ శ్రేణుల నిరసన







**పెన్ పవర్ – తాడేపల్లిగూడెం నవంబర్ 12:** కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు మంగళవారం భారీ స్థాయిలో నిరసన చేపట్టారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైసీపీ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ, “ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల ఆశలను చిద్రము చేసే విధంగా ప్రవర్తిస్తోంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను ఆమోదింపజేయడం పేదలకు పెద్ద వరమని” అన్నారు. ఐదు కాలేజీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయని గుర్తు చేశారు.

ప్రభుత్వ కాలేజీలను పీపీపీ మోడ్‌లో ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేదలకు అందాల్సిన ఉచిత వైద్య సేవలు, ఉచిత వైద్య విద్యను దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. “ఇది ప్రజావ్యతిరేక చర్య. ఈ కూటమి ప్రభుత్వం కోట్లు కొట్టుకునే పాలన నడుపుతోంది” అని మండిపడ్డారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై కూడా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. “సనాతన ధర్మం అని మాట్లాడే పవన్ కళ్యాణ్ ఇప్పుడు మౌనంగా ఉన్నారు. మీ ప్రభుత్వంలోని వ్యక్తి రెండు లక్షల కిలోల గోమాంసం ఎగుమతికి సిద్ధమవుతుంటే మీరు ఏం చేస్తున్నారు?” అని ప్రశ్నించారు.

“పవన్ కళ్యాణ్‌కు ప్రజా సమస్యలంటే ఆసక్తి లేదు. హైదరాబాద్‌లో బ్రేక్‌ఫాస్ట్, తిరుపతిలో లంచ్, మళ్లీ హైదరాబాద్‌లో డిన్నర్ ం ఇదే ఆయన దినచర్య” అంటూ ఎద్దేవా చేశారు.

ప్రజల పక్షాన నిలబడి వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజలే చూసే రోజు రానుందని హెచ్చరించారు.



# కడపలో జరుగు సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.






**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్12:** ఈనెల 6 , 7 తేదీలలో కడపలో జరుగు సిపిఐ (ఎమ్. ఎల్) లిబరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు వి. రవిశంకర్ అన్నారు. స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్లో సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. దీనికి

ముఖ్య అతిథిగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు వి.శంకర్ విచ్చేశారు. డిసెంబర్ 6,7 తేదీలలో కడపలో జరుగు పార్టీ రాష్ట్ర 9వ మహాసభల ఏర్పాట్లు, రాజకీయ తీర్మానాల రూపకల్పన, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజా పోరాటాల దిశ తదితర అంశాలపై నవంబర్ 11,12 తేదీలలో విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ వి. శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు పార్టీ జీవనంలో అత్యంత ప్రాధాన్యమైన ఘట్టమని, ఈ మహాసభల ద్వారా పార్టీ గతకాలపు పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. పార్టీ ప్రతి స్థాయిలో జిల్లా, మండల, గ్రామ, విద్యార్థి %-% యువజన, మహిళా, కార్మిక, రైతు సంఘాలలో మహాసభలకు సన్నాహాలు చురుకుగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన స్థాయిపై తీవ్ర ప్రభావం చూపుతున్న నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, విద్య ఆరోగ్య రంగాల పతనం, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ వంటి అంశాలపై పార్టీ విస్తృత ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కుల రక్షణ, సామాజిక న్యాయం, మహిళల భద్రత వంటి అంశాలను ప్రధాన చర్చనీయ అంశాలుగా రాష్ట్ర మహాసభల్లో ముందుకు తేవాలని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్ష శక్తుల ఐక్యత అత్యవసరమని, ప్రజా ఉద్యమాల ద్వారా ప్రత్యామ్నాయ రాజకీయ ధోరణిని బలపరచాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చౌరవ చూపితేనే సంపద సృష్టి



- జిల్లా పరిషత్ సీఈవో శ్రీహరి
- చెత్త సేకరణ పై గుడివాకులంక ప్రజలకు అవగాహన

**ఏలూరు నవంబర్ 12 పెన్ పవర్:** స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు రూరల్ మండలంలోని పలు గ్రామాలలో రూ.8 లక్షల నుంచి 14 లక్షల వ్యయంతో ప్రభుత్వం సంపద కేంద్రాలను నిర్మించిందని, అయితే ప్రజలు నాయకులు సిబ్బంది చొరవ చూపిచనే సంపద సృష్టి జరుగుతుందని జడ్పీ సీఈవో శ్రీహరి అన్నారు. గ్రామంలో ఇళ్లల్లో పొడి చెత్త ,తడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు అందించే విషయంలో పంచాయతీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బుధవారం గుడివాడ లంక గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన చెత్తను, కేంద్రాలకు సంపద కేంద్రాలకు తరలించేందుకు పారిశుద్ధ్య కార్మికులను, హరిత రాయబారులను నియమించిందని,కృత్రిమ ఎరువుల తయారీకి ప్రభుత్వం యంత్రాలను ఏర్పాటు చేసిందని, సేకరించిన తడి పొడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేసి రైతులకు విక్రయించి,సంపద సృష్టించేందుకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాలను ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీడీవో నాగరాజు కుమారి,ఆర్డిఓ శ్రీనివాస్ కూటమి నాయకులు

ఘంటసాల నాగరాజు దొరబాబు, సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై గర్జన




**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 12 :** ప్రభుత్వ కొత్త మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజా ఉద్యమం పేరిట బుధవారం పెద్దాపురం పట్టణంలో వైయస్ఆర్సీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను, నిరుపేదలకు మల్టీ స్పెషాలిటీ వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాడు ఒకేసారి 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని, ఆయన హయాంలోనే ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగాయన్నారు. కానీ నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఏర్పాటు చేయకుండా రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 10 మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం అంటూ ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వ పెద్దలు సిద్ధమయ్యారని, ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకే పీపీపీ పేరుతో కుట్ర చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ డీటీ ఎం.వి.వి. భానుకుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నెక్కంటి సాయి ప్రసాద్, బొడ్డు తులసి మంగతాయారు, ఏలేటి అనంతలక్ష్మి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గోష్పాద క్షేత్రంలో పవిత్ర గోదావరి మాతకు హారతి - పటిష్ఠ ఏర్పాట్లు పూర్తి



**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 12:**
గోష్పాద క్షేత్రంలో పవిత్ర గోదావరి మాతకు హారతి నిర్వహణకు అన్ని పటిష్ఠ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. బుధవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో టీటీడీ దాససాహిత్య ప్రాజెక్ట్ విశేషాధికారి ఆనంద తీర్థాచార్యతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అక్టోబర్ 27న జరగాల్సిన గోదావరి హారతి మొంథా తుఫాన్ కారణంగా వాయిదా పడినందున, నవంబర్ 14వ తేదీ శుక్రవారం సాయంత్రం గోదావరి హారతి వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పోలీసు, ఇరిగేషన్, వైద్య, ఆర్ అండ్ బి శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. త్రాగునీటి సదుపాయం, లైటింగ్, బారికేటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. గజ ఈతగాళ్లు, 15 బోట్లు, వాటికి సంబంధించిన టీషర్టు కూడా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దాస సాహిత్య ప్రాజెక్ట్ విశేషాధికారి ఆనంద తీర్థాచార్య మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో గత 15 సంవత్సరాలుగా గోదావరి హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి సాయంత్రం 4.30 గంటల నుండి 7.30 గంటల వరకు సంకీర్తన, సాంస్కృతిక కార్యక్రమాలు, వెంకటేశ్వర స్వామి పూజలు, అనంతరం రాత్రి 7 గంటలకు గోదావరి హారతి నిర్వహిస్తామని చెప్పారు. నాగ హారతి, నక్షత్ర హారతి, కుంభ హారతులు ఈ సందర్భంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ దేవ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరం నియోజకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం..

- మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీలు..
- బొడ్డు కు రైతు నాగలి(అరక) బహుకరణ పుప్పాల వెంకటరత్నం..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 12:** రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల, కస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీలు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ వివిధ విభాగాలకు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కోరుకొండ మండల చెందిన సీనియర్ నాయకుడు పుప్పాల వెంకటరత్నం ను రాజనగర్ నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడిగా ఎన్నుకోబడినందుకు ఆయనకు పలువురు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా రాజానగర నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు పుప్పాల వెంకటరత్నం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు చిరు సత్కారం చేశారు. పుప్పాల వెంకటరత్నం రాజానగర నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి కి రైతు ప్రోత్సాహక నాగలి ( అరక) బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తనకర నాగేశ్వరరావు, కంటే కేశ్వర రావు, బదిరెడ్డి రాజా, దూది కాంతారావు, గంగిశెట్టి చంటిబాబు, వంకా మల్లిబాబు, నూనె వెంకన్న,మార్ని రాము, పీత శ్రీను,మాత ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్12:** ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మండల కేంద్రమైన కిర్లంపూడి కాపుల వీధి రామాలయం వద్ద ఎనిమిది సంవత్సరాల క్రితం మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి చరిత్ర సృష్టించారు. విగ్రహం ఏర్పాటుచేసి 8 సంవత్సరాలు పూర్తిచేసుకుని 9 వ సంవత్సరంలోకి అడుగు పెడుతుండడంతో మాజీ మంత్రి ముద్రగడ తనయుడు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కాపుల వీధి రామాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకే కాక దేశంలో అన్ని వర్గాలకు మేలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,బీసీ, నాయకులతోపాటు ఏనుగు విధి రామాలయం కమిటీ పెద్దలు పాల్గొన్నారు.



# వరి కోతలపై రైతులకు అవగాహన.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 12:** కే గంగవరం మండలంలోని అద్దంపల్లి మరియు విలాస గంగవరం గ్రామాల్లో బుధవారం“పొలం పిలుస్తుంది” కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కోత అనంతరం వరి మూడులను ఎట్టి పరిస్థితుల్లోనూ అగ్నితో కాల్చరాదని, అలా చేస్తే భూమిలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుందని తెలిపారు. రైతులు పర్యావరణానికి అనుకూలమైన పద్ధతులను అవలంబించాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పెదకాపు, విఏఏ భవాని, రైతులు పాల్గొన్నారు.

# కోటలో కోటరీ...

**కడప నవంబర్ 12 పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కోటరీ నుంచి బయటకు రాలేదని పిస్తుంది. కేవలం పదకొండు సీట్లకే పరిమితమయినప్పటికీ జగన్ మాత్రం అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరునే అవలంబిస్తున్నారన్న అభిప్రాయం కలుగుతుంది. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది. ఏ నిర్ణయం తీసుకున్నా తప్పని సరి పరిస్థితుల్లో అమాత్యుల నుంచి నేతల వరకూ తలూపి ఉండవచ్చు. పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించి కోఆర్డినేటర్ల నియామకం నుంచి నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేదాల వరకూ ఏ మాత్రం పరిష్కారానికి జగన్ చొరవ చూపలేదు.అది కూడా వైసీపీ ఓటమికి ఒక కారణమని చెప్పక తప్పదు. కేవలం కోటరీ నేతల నివేదికలపైనే ఆధారపడి పార్టీని నడిపారు. ఒక రకంగా పార్టీని అసలు పూర్తిగా పట్టించుకోలేదు. తాను ప్రభుత్వంలో ఉన్న ఐదేళ్ల పాటు మళ్లీ అధికారంలోకి తనవల్లే రావాలని అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్లారు. కానీ ఆ ప్రయోగం బూమ్ రాంగ్ అయింది. అధికారం కోల్పోయిన తర్వాత ఆయనలో మార్పు వస్తుందని భావించిన నేతలకు నిరాశే ఎదురవుతుంది. ఎందుకంటే రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో నేతలకు, ద్వితీయ శ్రేణి నేతలకు మధ్య గ్యాప్ ఇంకా కొనసాగుతుంది. వాటిని పరిష్కరించేందుకు మాత్రం జగన్ చొరవ చూపడం లేదు. కనీసం జిల్లాల వారీగా సమావేశాలను ఏర్పాటు చేసి ముఖ్య నేతలను పక్కన పెట్టి ద్వితీయ శ్రేణి నేతల అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదుఇప్పటికీ కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కొందరి ఆధిపత్యమే పార్టీలో నడుస్తుంది. పార్టీకేంద్ర కార్యాలయంలోనూ కోటరీ పెత్తనం ఇంకా కనిపిస్తుంది. ఇప్పటికీ జగన్ వాస్తవ పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదన్న అభిప్రాయం వినిపిస్తుంది. దీంతో నేతలు కూడా జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చినప్పటికీ నేతలు వచ్చి కలిసే ప్రయత్నం కూడా చేయడంలేదు. వచ్చినా కోటరీ అడ్డుకుంటుందని భావించి వారు తమ నియోజకవర్గాల్లో మౌనంగా ఉన్నారు. ఇప్పటికైనా జగన్ సరైన నిర్ణయం తీసుకోకుంటే పార్టీ ఎదుగుదల అనేది జరగదన్నది సుస్పష్టం.

# టీడీపీలో కొత్త నీరు.. పాతనీరు

**నెల్లూరు, నవంబర్ 12 పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీకి అంతకు ముందు లేని సమస్య ఇప్పుడు రావడానికి ప్రధాన కారణం ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలేనన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. గత ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు చెందిన నేతలకు టిక్కెట్లను ఇచ్చి తెలుగుదేశం పార్టీ నాయకత్వం బరిలోకి దింపింది. ముఖ్యంగా వైసీపీ నుంచి వచ్చిన నేతలు ఎక్కువ మందికి టిక్కెట్లు ఇచ్చిన వారిలో ఉన్నారు. అయితే వారికి, కొన్నేళ్లుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న వారికి మధ్య గ్యాప్ పెరిగింది. ఇతర పార్టీల నుంచి వచ్చి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు స్థానిక టీడీపీ నేతలను దగ్గరకు తీసుకోవడం లేదు. తమకు తాము ప్రత్యేకంగా ఒక టీం ను ఏర్పాటు చేసుకుని ముందుకు వెళుతున్నారు. అంటే పాత టీడీపీ నేతలపై వారికి నమ్మకం లేకనే ఈ మధ్య అనేక వివాదాలకు కారణమయింది. తంబళ్లపల్లి నకిలీ మద్యంకేసు దగ్గర నుంచి కావలి నియోజకవర్గం రగడ వరకూ అదే సమస్య. ఎందుకు ఇతర పార్టీల నేతలను పార్టీలోకి చేర్చుకోవాలి? నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న టీడీపీకి పోటీ చేసే నేతలు లేరా? అన్న ప్రశ్న తెలుగు తమ్ముళ్లలో వ్యక్తమవుతుంది. కేవలం ఆర్థికంగానూ, సామాజికపరంగానూ లెక్కలు వేసుకుని ఇతర పార్టీల నేతలకు గాలం వేసి మరీ పార్టీ కండువాలు కప్పేసి వారికే బీఫారాలు ఇస్తే ఇక తాము దశాబ్దాలుగా పడిన కష్టాలకు ప్రతిఫలిం ఏముంటుందని కొందరు నేతలు ఆఫ్ ది రికార్డుగా ప్రశ్నిస్తున్నారు. గెలిచిన తర్వాత తమను చులకన చేసి చూడటం, తమను వేగులుగా భావించి దగ్గరకు రానివ్వకపోవడం వంటి వాటిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని నెల్లూరు జిల్లాకు చెందిన కొందరు టీడీపీ నేతలు నేరుగా నారా లోకేశ్ కు ఫిర్యాదు చేశారు. . కావలి టీడీపీ నేత సుబ్బనాయుడు మృతి తర్వాత జరిగిన ఘటనలు చూస్తే ఇదే అర్థమవుతుంది. సుబ్బనాయుడు మృతి పట్ల నెల్లూరు జిల్లాలోని నేతలు సీరియస్ గా స్పందించాల్సిన సమయంలో వారు మౌనంగా ఉండటంతో పాటు ఆయన అంత్యక్రియలకు పార్లమెంటు సభ్యుడు, చాలా మంది ఎమ్మెల్యేలు డుమ్మాకొట్టడం కూడా పార్టీ పరిస్థితికి అద్దం పడుతుంది. అయితే ఇటీవల కావలి నియోజకవర్గంలో పర్యటించిన లోకేశ్ దగదర్తి వెళ్లి సుబ్బనాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. కావలి టీడీపీలో తలెత్తిన విభేదాలను పరిష్కరించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి బాధ్యతను అప్పగించారు. అయితే వేమిరెడ్డికి, కావ్య కృష్ణారెడ్డికి కూడా పొసగదని అంటున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరులోని అనేక నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల డామినేషన్ పెరిగిపోవడంతో టీడీపీ ఒరిజనల్ నేతలు ఇబ్బందులు పడుతున్నారు. మరి దీనికి పార్టీ నాయకత్వం ఏ రకమైన పరిష్కారం చూపుతుందన్నది చూడాలి.

# కంటికి కునుకు లేకుండా చేస్తున్న 22ఏ

**కాకినాడ, నవంబర్ 12 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో 22A సమస్య లక్షల మంది ఏపీ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. 1977లో అమలు చేసిన ఏపీ అసైన్డ్ ల్యాండ్ చట్టం కింద పేదలు, భూమి లేని కుటుంబాలకు కేటాయించిన 35.4 లక్ష ఎకరాల భూములు ఇప్పటికీ వివాదాల్లోనే ఉన్నాయి. ఈ భూములు రిజిస్ట్రేషన్ చేయకుండా, ట్రాన్స్‌ఫర్ చేయకుండా 22A లిస్ట్‌లో ఉంచడం వల్ల లక్షలాది మంది రైతులు, కుటుంబాలు ఆర్థిక నష్టాలు, సామాజిక అస్థిరత్వానికి గురవుతున్నారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం పరిష్కారాలు ప్రకటించినప్పటికీ, మార్చి 2025 నుంచి జూన్ 2026 వరకు విస్తరించిన ఆలస్యం ప్రజల అసంతృప్తిని పెంచుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో 22A భూముల సమస్యలు అసైన్డ్ చట్టం అమలు తీరుతో ప్రారంభమయ్యాయి. ఈ చట్టం ప్రకారం, SC/ST, BC, మైనారిటీలు, భూమిలేని పేదలకు కేటాయించిన భూములను ట్రాన్స్‌ఫర్ చేయకూడదని నిబంధనలు విధించారు. ఈ భూములు 'ప్రొటెక్టెడ్' గా ఉండాలని ఉద్దేశ్యం. కానీ భూములు పొందిన అనేక మంది వాటిని అమ్ముకోవడం, బదలాయించడం చేశారు. అలాగే రికార్డుల ఫ్రాడ్ వల్ల డాటెడ్ ల్యాండ్స్ గా మారాయి. వైఎస్ఆర్సీపీ హయాంలో ఇష్టం వచ్చినట్లుగా 22%ను అమలు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో సమస్య తీవ్రం అయింది. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి కాలనీ.. ప్రతి భూమిపై 22%ఖ% అమలు చేశారు. కొన్ని చోట్ల ఆయా కాలనీల వాసుల వద్ద ప్రభుత్వం డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేసింది. అంటే..అధికారికంగా అమ్మేసింది. గుంటూరులోని నల్లకుంటగా పిలిచే లక్ష్మిరఘురామయ్య నగర్ ఒకప్పుడు పేదలకు ప్రభుత్వం చిన్న చిన్న స్థలాల రూపంలో ఇచ్చింది. తర్వాత వాటిని నామినల్ ధరకు వారికి అమ్మకపు రిజిస్ట్రేషన్ చేసింది.కానీ వైసీపీ హయాంలో ఈ కాలనీని కూడా 22a కిందకు తెచ్చారు. ఈ కారణంగా ప్రజలు ఆస్తి ఉన్నా..దాన్ని బదలాయించుకోలేకపోతున్నారు. అదే సమయంలో రాజకీయకక్షలు తీర్చుకోవడానికి కూడా ఈ చట్టాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే తమకు కావాల్సిన భూములకు మాత్రం ఫ్రీహోల్డ్ ఇచ్చి భూముల్ని కొట్టేసే కుట్ర చేశారన్న ఆరోపణలు రావడంతో 2024లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా 20 లక్షల ఎకరాల రిజిస్ట్రేషన్ ఫ్రీజ్ విధించారు. మొత్తం అవకతవకలపై విచారణ జరుపుతున్నారు. ఈ సమస్యలు రైతులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలను బాధిస్తున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, గుంటూరు జిల్లాల్లో లక్షలాది అప్లికేషన్లు CCLA కు వచ్చాయి. SC/ST కమ్యూనిటీలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు, ఎందుకంటే ఈ భూములు వారి జీవనాధారం. 2025 జులైలో రిజిస్ట్రేషన్ ఫ్రీజ్ రెండో సంవత్సరంలోకి ప్రవేశించడంతో సమస్య పరిష్కారం కోసం ఎదురు చూస్తూ అలసిపోతున్నారు. ప్రస్తుత రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ జనవరి 2025లో 22A బ్యాన్ లిఫ్ట్ చేస్తామని ప్రకటించారు. డిస్ట్రిక్ట్ కలెక్టర్లకు మూడు రోజుల్లో రిపోర్ట్ సమర్పించమని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 25, 2025న మంత్రి "ప్రైవేట్ ల్యాండ్స్‌ను 22A లిస్ట్ నుంచి తొలగించమని" కలెక్టర్లకు సూచించారు. యాక్ట్‌లో అప్పీల్ అథారిటీని ఆర్డీఎలకు మార్చి, డిస్ప్యూట్ రిసాల్వ్ చేయడానికి వేగం తీసుకురావాలని చెప్పారు. తర్వాత డిస్ట్రిక్ట్-లెవల్ అసైన్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 16, 2025లో మార్చి నుంచి మూడు నెలల్లో పరిష్కరిస్తామని ప్రామిస్ చేశారు. కానీ ఇప్పటికీ పరిష్కారం కాలేదు. భూ సమస్యల పరిష్కారం అంత తేలిక కాదు. కానీ పరిష్కారం అసాధ్యం వైసీపీ హయాంలో జరిగిన అవకతవకల ఇన్వెస్టిగేషన్ కు అధిక సమయం పడుతోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ల్యాండ్ రీ-సర్వేలు, డిస్ట్రిక్ట్ కమిటీల ఏర్పాటు %-% జనవరి 20, 2025 నుంచి రీ-సర్వే ప్రారంభించారు, కానీ పూర్తి అమలుకు 4-6 నెలలు పడుతుందని అంటున్నారు. కానీ ఎప్పటికప్పుడు త్వరలో అంటున్నారు కానీ.., పరిష్కారం దిశగా ఆలోచనలు చేయడం లేదు. GoM రికమెండేషన్లు, డిజిటల్ రికార్డులు భూ-రక్ష వంటివి ద్వారా త్వరిత పరిష్కారం సాధ్యమేనని ప్రభుత్వానికి చిత్తశుద్ధే ఉండాలని అంటున్నారు. మరి ప్రభుత్వం ఆలకిస్తుందా ? ప్రభుత్వాలే సృష్టించిన పేదల కష్టాలు తీరుస్తుందా?

# వైఎస్ జగన్ బ్యాక్ స్టెప్...

**విజయవాడ, నవంబర్ 12, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ సీబీఐ కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యక్తిగత మినహాయింపు కోరుతూ జగన్ సీబీఐ కోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాంపల్లి సీబీఐ కోర్టు వైఎస్ జగన్ పిటిషన్ విచారించి.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐను ఆదేశించింది. అయితే జగన్ అభ్యర్థనపై సీబీఐ అభ్యంతరం తెలపటంతో వైఎస్ జగన్ కోర్టు ఎదుట హాజరు కానున్నట్లు సమాచారం. ఆయన తరుపు న్యాయవాదులు వారం రోజులు సమయం కోరగా.. నవంబర్ 21వ తేదీ వరకూ సీబీఐ కోర్టు సమయం ఇచ్చింది.మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీబీఐ కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కానున్నారు. నవంబర్ 21లోగా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో వైఎస్ జగన్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు వైఎస్ జగన్ సీబీఐ కోర్టుకు తెలియజేశారు. వైఎస్ జగన్ ఇటీవల యూరప్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే యూరప్ పర్యటన పూర్తై వచ్చిన తర్వాత నవంబర్ 14వ తేదీలోగా కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని సీబీఐ కోర్టు వైఎస్ జగన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలంటూ వైఎస్ జగన్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన సీబీఐ కోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐను ఆదేశించింది. అయితే వైఎస్ జగన్ అభ్యర్థనపై సీబీఐ అభ్యంతరం తెలుపుతూ కౌంటర్ దాఖలు చేసింది.దీంతో కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యేందుకు వారం రోజులు సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ తరుపున ఆయన న్యాయవాదులు కోర్టును కోరారు. దీంతో నవంబర్ 21 వరకు సమయం ఇస్తూ సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఆలోపు వైఎస్ జగన్ నాంపల్లి సీబీఐ కోర్టులో హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు అక్టోబర్ నెలలో వైఎస్ జగన్ లండన్ పర్యటనకు వెళ్లారు. లండన్ పర్యటనకు అనుమతి ఇవ్వాలంటూ



అంతకుముందే సీబీఐ కోర్టును కోరారు. ఈ వినతిని పరిశీలించిన సీబీఐ కోర్టు.. షరతులతో జగన్ లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చింది. పర్యటన పూర్తైన తర్వాత నవంబర్14వ తేదీలోగా వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరు కావాలని స్పష్టం చేసింది.అయితే లండన్ పర్యటన నుంచి వచ్చిన అనంతరం వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ జగన్ కోర్టులో పిటిషన్ వేశారు. తాను కోర్టుకు హాజరయ్యేందుకు ప్రభుత్వం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాల్సి వస్తుందని.. ఇది ప్రభుత్వ యంత్రాంగానికి భారమని పిటిషన్‌లో జగన్ పేర్కొన్నారు. వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వాలని పిటిషన్ వేశారు.వైఎస్ జగన్ పిటిషన్ మీద విచారణ జరిపిన సీబీఐ కోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐను ఆదేశించింది. అయితే వైఎస్ జగన్ అభ్యర్థనపై కేంద్ర దర్యాప్తు సంస్థ అభ్యంతరాలు తెలియజేయటంతో.. వ్యక్తిగతంగా హాజరయ్యేందుకు వారం రోజులు గడువు కావాలని జగన్ తరుపు న్యాయవాదులు కోర్టును కోరారు. దీంతో నవంబర్ 21వ తేదీ వరకూ గడువు ఇస్తూ సీబీఐ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది . మరి నవంబర్ 21లోపు వైఎస్ జగన్ సీబీఐ కోర్టులో హాజరవుతారా లేదా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# నాలుగున్నర గంటల్లో తిరుపతి




**విజయవాడ, నవంబర్ 12, ( పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌కు రైల్వేశాఖ శుభవార్త అందించింది. ఏపీలో మరో వందే భారత్ రైలు అందుబాటులోకి రానుంది. ఈ నెలాఖరు నుంచి విజయవాడ బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే షెడ్యూల్, రూట్ మ్యాప్ ఖరారు చేశారు. ఈ రైలు వారంలో మంగళవారం మినహా మిగిలిన ఆరు రోజులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. అలాగే ఈ రైలు అందుబాటులోకి వస్తే విజయవాడ నుంచి తిరుపతికి కేవలం నాలుగున్నర గంటల్లో చేరుకోవచ్చని రైల్వే అధికారులు చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి త్వరలోనే మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రానుంది. రైల్వే శాఖఏపీకి మరో వందే భారత్ రైలును మంజూరు చేసింది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న విజయవాడ%-%బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నవంబర్ నెలాఖరుకు పట్టాలు ఎక్కనుంది. విజయవాడ బెంగళూరు వందే భారత్ రైలుకు సంబంధించిన.. రూట్ మ్యాప్, షెడ్యూల్ రైల్వేశాఖ తాజాగా ఖరారు చేసింది. విజయవాడ - బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు.. మంగళవారం మినహా వారంలో అన్ని రోజులూ అందుబాటులో ఉంటుంది. ఈ వందేభారత్ రైలు ద్వారావిజయవాడ నుంచి బెంగళూరుకు 9 గంటల్లోపేచేరుకోవచ్చు. విజయవాడ బెంగళూరు వందే భారత్ రైలుకు తెనాలి, ఒంగోలు, నెల్లూరు రైల్వేస్టేషన్, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం రైల్వేస్టేషన్‌లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు.మరోవైపు విజయవాడ బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో మొత్తం 8 బోగీలు ఉంటాయి. 7 ఏసీ చైర్‌కార్ బోగీలు ఉంటే.. ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ బోగీ ఉంటుంది. విజయవాడ బెంగళూరు వందేభారత్ రైలు 20711 నంబరుతో అందుబాటులో ఉంటుంది. ఈ రైలు ప్రతి రోజూ ఉదయం 5 గంటల 15 నిమిషాలకు విజయవాడలోబ యలుదేరుతుంది. మధ్యాహ్నం 2 గంటల 15 నిమిషాలకు బెంగళూరు రైల్వేస్టేషన్ చేరుకుంటుంది. 20712 నంబరుతో బెంగళూరు విజయవాడ వందేభారత్ రైలు సేవలు అందుబాటులో ఉంటాయి. బెంగళూరు విజయవాడ వందేభారత్ రైలు.. బెంగళూరులో మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాలకు బయల్దేరుతుంది. రాత్రి 11.45 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్ చేరుకుంటుంది.మరోవైపు విజయవాడ బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి వస్తే తిరుపతికి వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడ వైపు నుంచి తిరుపతి వెళ్లేవారికి ఈ రైలు అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది. విజయవాడ బెంగళూరు వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే.. కేవలం నాలుగున్నర గంటల్లోనే విజయవాడ నుంచి తిరుపతికి చేరుకోవచ్చు. అయితే ముందే చెప్పుకున్నట్లుగా ఈ రైలు మంగళవారం మినహా వారంలో మిగతా అన్ని రోజులూ అందుబాటులో ఉంటుంది. విజయవాడలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరితే.. ఉదయం 9.45గంటల సమయానికి తిరుపతి రైల్వేస్టేషన్ చేరుకోవచ్చు.ఇక బెంగళూరు విజయవాడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు.. సాయంత్రం 6.55గంటల సమయానికి తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుంది. రాత్రి 11 గంటల 45 నిమిషాలకు విజయవాడ రైల్వేస్టేషన్ చేరుకోవచ్చు.మరోవైపు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేందుకు ఇప్పటి వరకూ కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలు మాత్రమే ప్రయాణికులకు అందుబాటులో ఉంది. ఈ రైలు వారంలో కేవలం మూడు రోజులు మాత్రమే నడుస్తోంది. ఈ నేపథ్యంలో విజయవాడ బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి వస్తే.. ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# టీడీపీలో ఆ ఎమ్మెల్యేలపై చర్యలే....

**విజయవాడ, నవంబర్ 12 పెన్ పవర్:** ప్రత్యర్థులే కాదు.. సొంత వారి చర్యలపై దృష్టి పెట్టి ఉండాలంటారు పెద్దలు. ఎందుకంటే తమ వెంటే ఉండి తప్పులు చేసిన వారు ఉంటారు. అటువంటి వారితో చెడ్డ పేరు రావడం ఖాయం. ఇప్పుడు ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ జాగ్రత్తలు పడుతున్నారు. వరుసగా వారు చేస్తున్న ప్రకటనలు ఇప్పుడు కూటమిలో వస్తున్న మార్పులను తెలియజేస్తోంది. రానున్న కాలంలో సంక్లిష్ట పరిస్థితులు ఎదురవుతాయని గ్రహించి ముందుగానే వారు ఇప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పనిచేయని ఎమ్మెల్యేలను క్లాస్ పీకుతున్నారు. సొంత చరిష్మాతో గెలిచాం అనుకుంటున్న ఎమ్మెల్యేలు బయటకు వెళ్ళిపోవచ్చు అని చంద్రబాబు సూచించారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలు చాలామంది వ్యవహార శైలి బాగాలేదని.. అటువంటివారు పనితీరు మార్చుకోవాలని లోకేష్ హెచ్చరించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అవకాశం ఇస్తే.. వారి నమ్మకాన్ని వమ్ము చేసుకోకూడదని పవన్ కళ్యాణ్ గట్టిగానే ఎమ్మెల్యేలకు హెచ్చరికలు పంపారు. తద్వారా మున్ముందు గట్టి మార్పులే ఉంటాయని సంకేతాలు పంపారు.చంద్రబాబుతో పాటు పవన్ రెక్కల కష్టంపై కూటమి అధికారంలోకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత తోడు వీరి కృషి ఉంది. ఆపై లోకేష్ పట్టుదల కూడా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ఎమ్మెల్యేల పనితీరుతో చెడ్డ పేరు వస్తుందని నేరుగా



గ్రహించారు. ముఖ్యంగా టిడిపిలో పరిస్థితి చేయి దాటుతుందన్న అనుమానాలు ఉన్నాయి. 1995లో పార్టీ బాధ్యతలు తీసుకున్నారు చంద్రబాబు. చాలామంది తటస్థులను సైతం రాజకీయాల్లోకి తీసుకొచ్చి అవకాశాలు కల్పించారు. దాని ద్వారా ఆయనకు రాజకీయ ప్రయోజనం దక్కిందే కానీ.. ఇప్పటిలా ఇబ్బందులు ఎదురు కాలేదు. కూటమి ప్రభంజనంలో వైసీపీ బలమైన నియోజకవర్గాలను సైతం చాలామంది అలవోకగా గెలవగలిగారు. అయితే అటువంటి వారు తమ సొంత చరిష్మాతో గెలిచామని భావిస్తున్నారు. వారితోనే ఇప్పుడు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. టిడిపి ఎమ్మెల్యేల పనితీరు ప్రభావం కూటమిపై పడుతోంది. చంద్రబాబులో అదే కలవరం.మూడు దశాబ్దాలుగా పార్టీ బాధ్యతలు చూస్తున్నారు చంద్రబాబు. అధికారంలో ఉన్నారు. విపక్షంలో సైతం కొనసాగారు. కానీ ఈసారి విచిత్రంగా కొత్తవారు గెలిచారు. అటువంటి వారి నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎలా బయటపడాలో కూడా చంద్రబాబుకు తెలియడం లేదు. కొలికపూడి శ్రీనివాసరావు, బొజ్జల సుధీర్ రెడ్డి, రెడ్డప్ప గారి మాధవి, కావ్య కృష్ణారెడ్డి, జయ చంద్రారెడ్డి వంటి వారితో ఎప్పటికప్పుడు ఇబ్బందులు వస్తూ వచ్చాయి. ఇలానే వదిలేస్తే తెలుగుదేశం పార్టీతో పాటు కూటమికి ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే చంద్రబాబు ఎలా గాడిలో పెట్టాలన్న ఆలోచనతో ఉన్నారు. అయితే వివాదాస్పద ఎమ్మెల్యేల చుట్టూ ఇప్పుడు టిడిపి అనుకూల మీడియా వాచ్ ఉంటుంది. ఆపై నిఘా వర్గాలు కూడా ఉంటాయి. అటువంటి ఎమ్మెల్యేలను వదులుకోవాలంటే.. వారిపై ఒక రకమైన ముద్ర వేసి విడిచి పెడతారు. రాజకీయాల్లో రాణించలేని పరిస్థితి ఉంటుంది. అదే విషయాన్ని ఈ ఎమ్మెల్యేలకు చెబుతోంది అత్యున్నత కమిటీ. వివాదాస్పద ఎమ్మెల్యేల తీరు రోజురోజుకు జఠిలం అవుతున్న తరుణంలో.. ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. మారుతారా? మారరా? మారకపోతే ఇన్ని ఇబ్బందులు ఉంటాయి? ఇది ఇబ్బందులు పడాల్సి ఉంటుంది అంటూ ఆ కమిటీ స్పష్టం చేస్తుంది. వినకపోతే వారి విషయంలో సీరియస్ యాక్షన్ మొదలు అవుతుంది.

# సిరాజ్ స్ఫూర్తితో టీమిండియాలోకి వస్తా.. భారత అండర్-19 జట్టులో హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ట్రై సిరీస్ కోసం బీసీసీఐ ఇండియా అండర్19-% ఏ, ఇండియా అండర్19 - బి జట్లను మంగళవారం (నవంబర్ 11) ప్రకటించింది. ఈ సిరీస్‌లో ఇండియా అండర్19%-% ఏ, ఇండియా అండర్19%-% బి జట్లతో పాటు అఫ్గానిస్తాన్ అండర్-19 మూడో జట్టుగా పాల్గొంటుంది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా ఈ నెల 17 నుంచి 30 వరకు జరిగే ఈ ముక్కోణపు సిరీస్ జరుగుతుంది. జూనియర్ క్రికెట్‌లో దుమ్మురేపుతున్న హైదరాబాద్ యంగ్‌స్టర్ ఆరోన్ జార్జ్‌కు నేషనల్ టీమ్‌కు నాయకత్వం వహించే అరుదైన అవకాశం దక్కింది. ఇండియా అండర్19%-% బి జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ ట్రై సిరీస్ లో చెప్పుకోదగ్గ విషయం ఏంటంటే.. హైదరాబాద్ నుండి మరో క్రికెటర్ అండర్-19 ఇండియా ఏ టీంలోకి ఎంట్రీ ఇచ్చాడు. నాంపల్లి మల్లెపల్లికి చెందిన మహమ్మద్ మాలిక్ ను బీసీసీఐ అండర్-19 ఏ టీమ్ లో అవకాశం కల్పించింది. ఈ హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ ఇటీవలే జరిగిన అండర్- 19 వినూ మాంకడ్ ట్రోఫీలో టాప్ వికెట్ టేకర్ గా నిలిచి జట్టులో స్థానం సంపాదించాడు. మహమ్మద్ మాలిక్ భారత అండర్ 19 జట్టుకు ఎంపిక కావడంతో అతని తండ్రి మహ్మద్ అబ్దుల్ లక్డికపుల్ లో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సెలెబ్రశాం చేసుకున్నారు. ఇండియన్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రేరణతో ప్రాక్టీస్ చేసి, అండర్ 19 టీమ్ కు సెలెక్ట్ అయినట్లు మహమ్మద్ మాలిక్ తెలిపారు. ఈ నెల 17న బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న సిరీస్ లో పాల్గొననున్నట్లు మాలిక్ అన్నారు. భవిష్యత్తులో ఇండియన్ టీమ్ కు ప్రాతినిధ్యం వహించడం తన డ్రీమ్ అని.. ఆ దిశగా తాను మెరుగైన ప్రదర్శన ఇస్తానని మాలిక్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు చెందిన వికెట్ కీపర్ ఆర్.అలంకృత్, వాఫి కచ్చి ఇండియా%-%ఎ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఈ జట్టుకు విహాన్ మల్హోత్రా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

**ఇండియా అండర్-19 A స్క్వాడ్:**
విహాన్ మల్హోత్రా ( కెప్టెన్), అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), వాఫీ కచ్చి, వంశ్ ఆచార్య, వినీత్, లక్ష్య రాయ్చందనీ, రాపోల్ (వికెట్ కీపర్), కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, అన్మోల్జీత్ సింగ్, మహ్మద్ ఎనాన్, హెనిల్ పటేల్, అశుతోష్ మహీదా, ఆదిత్య రావత్, మహ్మద్ మాలిక్

**భారత U19 B స్క్వాడ్:**
ఆరోన్ జార్జ్ (కెప్టెన్), వేదాంత్ త్రివేది (వైస్ కెప్టెన్), యువరాజ్ గోహిల్, మౌల్యరాజ్‌సిన్హ్ చావ్డా, రాహుల్ కుమార్, హర్వాన్ష్ సింగ్ (వికెట్ కీపర్), అన్వయ్ ద్రవిడ్ (వికెట్ కీపర్), RS అంబరీశ్, బీకే కిషోర్, పుష్పక్, హేమ్చుదేశన్, ఉదవ్ మోహన్, ఇషాన్ సూద్, దీపేష్, రోహిత్ కుమార్ దాస్ (CAB)

# రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్‌కు బిగ్ షాక్.. చిన్నస్వామిలో మ్యాచ్‌లు లేనట్టే.. కొత్త వేదిక ఎక్కడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్ కు బిగ్ షాక్. 32000 సీటింగ్ కెపాసిటీ ఉన్న చిన్నస్వామి స్టేడియంలో ఇకపై క్రికెట్ ఆడే సూచనలు కనిపించడం లేదు. 2025 జూన్ 4న చిన్నస్వామి స్టేడియంలో విషాదం చోటు చేసుకోవడమే ఇందుకు కారణం. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ విజయోత్సవ వేడుకల తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఈ పరిణామం తర్వాత భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు రిపీట్ కాకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలని కర్ణాటక ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తమ హోమ్ మ్యాచ్ లు చిన్నస్వామి స్టేడియంలో ఆడే అవకాశాలు లేనట్టు వార్తలు వస్తున్నాయి. హోమ్ గ్రౌండ్ లో మ్యాచ్ లు లేకపోవడం ఏ జట్టుకైనా బ్యాడ్ న్యూస్. ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆడబోయే తమ మ్యాచ్ లు పుణే వేదికగా పుణే గహుంజేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) స్టేడియంలో జరిగే అవకాశం ఉంది. ముంబై క్రికెట్ అసోసియేషన్ కమలేష్ పిసల్ మాట్లాడుతూ.. "పూణేలో ఆర్సీబీ మ్యాచ్ లకు ఆతిథ్యమివ్వడం ఇంకా చర్చల్లో ఉంది. ఈ విషయం ఇంకా ధృవీకరించబడలేదు. తొక్కిసలాట కారణంగా కర్ణాటకలో సమస్య ఉంది. వారు వేరే వేదిక కోసం చూస్తున్నారు. మేము మా స్టేడియంలో మ్యాచ్ లు ఆడుకోమని ఆఫర్ ఇచ్చాము". అని ముంబై క్రికెట్ అధికారి ఒకరు అన్నారు. ఇటీవలే జరిగిన మహిళల వరల్డ్ కప్ మ్యాచ్ లు కూడా చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించలేదు. ఈ స్టేడియంలో జరగాల్సిన ఐదు మ్యాచ్‌లను నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంకు తరలించారు. చిన్నస్వామి ఈ స్టేడియాన్ని మరపిస్తూ బెంగళూరులో అతి పెద్ద క్రికెట్ స్టేడియాన్ని నిర్మించబోతున్నారు. భవిష్యత్తులో బెంగళూరు నగరంలో కొత్త క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుంది. ఈ స్టేడియం సూర్య సిటీ, బొమ్మసంద్రలో ఉంటుంది. స్టేడియం సీటింగ్ కెపాసిటీ 80,000 కావడం విశేషం. ఇండియాలోనే రెండో అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా మారనుంది.ఎం.చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట తర్వాత బెంగళూరు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బొమ్మసంద్రలోని సూర్య సిటీలో రూ.1,650 కోట్లతో మెగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆమోదించారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం తర్వాత ఇండియాలో ఇదే అతి పెద్ద స్టేడియంగా మారనుంది. చిన్నస్వామి స్టేడియం కెపాసిటీ 32,000 కాగా.. 17 ఎకరాల్లో విస్తరించి ఉంది.

# కోహ్లీకి కలిసొచ్చిన బాబర్ ఫెయిల్యూర్.. వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-5లోకి



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో టాప్-5 లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన తొలి రెండు వన్డేల్లో డకౌటైన విరాట్.. టాప్-5లో చోటు కోల్పోయి ఆరో స్థానానికి పడిపోయాడు. పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలోకి విఫలం కావడం విరాట్ కు కలిసొచ్చింది. బుధవారం (నవంబర్ 12) ఐసీసీ ప్రకటించిన లేటెస్ట్ ర్యాంకింగ్స్ లో ఒక స్థానం ఎగబాకి కోహ్లీ ఐదో స్థానంలో నిలిచాడు. మరోవైపు బాబర్ అజామ్ రెండు స్థానాలు దిగజారి ఏడో ర్యాంక్ కు పడిపోయాడు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఆస్ట్రేలియా పై ఇటీవలే జరిగిన వన్డే సిరీస్ లో సత్తా చాటిన రోహిత్.. 38 ఏళ్ళ వయసులో వన్డేల్లో నెంబర్ ర్యాంక్ కు చేరుకొని చరిత్ర సృష్టించాడు. ఈ సిరీస్ కు ముందు మూడో స్థానంలో ఉన్న హిట్ మ్యాన్.. రెండు స్థానాలు ఎగబాకి నెంబర్ స్థానానికి చేరుకోవడం విశేషం. అంతేకాదు వన్డేల్లో అతి పెద్ద వయసులో నెంబర్ ర్యాంక్ అందుకున్న ప్లేయర్ గా రికార్డులకెక్కాడు. సహచర ప్లేయర్ శుభమాన్ గిల్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్ ఇబ్రహీం జద్రాన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రేయాస్ అయ్యర్ ఒక స్థానం మెరుగుపర్చుకొని తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ తో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో అద్భుతంగా రాణించిన డారిల్ మిచెల్ మూడో స్థానంలో నిలిచాడు. శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక ఒక స్థానం ఎగబాకి ఆరో స్థానానికి చేరుకున్నాడు. ఐర్లాండ్ బ్యాటర్ హ్యారీ టెక్టార్ 8 స్థానంలో ఉండగా.. వెస్టిండీస్ వికెట్ కీపర్ బ్యాటర్ 10 స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ ఓపెనర్ సైన్ అయూబ్ ఏకంగా 18 స్థానాలు ఎగబాకి 36 వ స్థానికి చేరుకోవడం విశేషం.

రెజీనా కసాండ్రా యొక్క తాజా ఫోటోషూట్ 'లిల్లీ విల్లీ' చుట్టూ సందడి చేస్తుంది



# ఇకపై ప్రభాస్ ఫోకస్ మొత్తం ఆ రెండింటి పైనే!



రుక్మిణి వసంత్ శైలి అంతిమ లక్ష్యం



తెలుగు సినిమా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నేపథ్యంలో ప్రతీ సినిమా పూర్తవడానికి చాలానే కాలం పడుతుంది. క్యాస్టింగ్ నుంచి విజువల్స్ వరకు, వీఎఫ్ఎక్స్ నుంచి ఎడిటింగ్ వరకు అన్నీ టాప్ గా ఉండాలని ప్రతీ విషయంలో జాగ్రత్త తీసుకోవడంతో భారీ బడ్జెట్ సినిమాలన్నీ బాగా ఆలస్యమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే స్టార్ హీరోలు ఒక్కో సినిమా చేయడానికి సుమారు రెండేళ్లు తీసుకుంటున్నారు .

**పలుసార్లు వాయిదా పడ్డ రాజా సాబ్**

కానీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం త్వరత్వరగా సినిమాలను పూర్తి చేస్తూ వస్తున్నారు. కనీసం సంవత్సరానికి ఒక సినిమా అయినా రిలీజయ్యేట్టు చూసుకుంటున్నారు ప్రభాస్. గతేడాది కల్కి సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించిన ప్రభాస్, ఈ ఇయర్ రాజా సాబ్ ను ఆడియన్స్ ముందుకు తీసుకొద్దామనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల మధ్యలో షూటింగ్ లేటవడంతో రాజా సాబ్ వాయిదా పడింది.

**సంక్రాంతి కానుకగా రానున్న రాజా సాబ్**

పలు వాయిదాలు పడ్డ తర్వాత రాజా సాబ్ ను డిసెంబర్ లో రిలీజ్ చేద్దామని మేకర్స్ భావించారు. కానీ భారీ సినిమా కావడంతో సంక్రాంతి సీజన్ అయితే ఈ సినిమా ఎక్కువ మంది ఆడియన్స్ కు రీచ్ అవడంతో పాటూ మంచి కలెక్షన్లు వస్తాయని భావించి సినిమాను జనవరి 9న రిలీజ్ చేయాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. ఇదిలా ఉంటే తాజాగా రాజా సాబ్ కు సంబంధించి ప్రభాస్ పోర్షన్ షూటింగ్ పూర్తైందని తెలుస్తోంది.

**రాజా సాబ్ ను పూర్తి చేసేసిన డార్లింగ్**

ఇప్పటివరకు ఓ వైపు మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ ను, మరోవైపు హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలను చేస్తున్న ప్రభాస్, త్వరలోనే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ ను మొదలుపెట్టి ఫౌజీ మరియు స్పిరిట్ సినిమాలను ఒకేసారి చేయనున్నట్టు తెలుస్తోంది. ఆల్రెడీ ఫౌజీ ఎప్పుడో మొదలవడంతో ఆ సినిమా త్వరగానే పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫౌజీని పూర్తి చేశాక ప్రభాస్ తన ఫోకస్ మొత్తాన్ని స్పిరిట్ పైనే పెట్టనున్నారని సమాచారం. స్పిరిట్ తర్వాత కల్కి2, సలార్2 సినిమాలను చేయనున్నారు ప్రభాస్.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com